


నిజాయితీ - నిష్పాక్షికత

# వార్తలు

దిన పత్రిక

చీఫ్ ఎడిటర్ : ఈశ్వరగారి రమణ

నిజాయితీ - నిష్పాక్షికత వార్తలు దిన పత్రిక



50 సంవత్సరాల అనుభవం కలిగిన జర్నలిస్టుల ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా దిగ్విజయంగా నిర్వహించబడుతున్నటువంటి వార్తలు దినపత్రికకు ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ లోని జిల్లాల వారీగా మండల వారీగా విలేకరులు కావలెను

040-2001 2222 +91-9000279919



www.vaarthalu.in

శనివారం , ఫిబ్రవరి 07 , 2026, సంపుటి : 18 సంచిక : 79 - పేజీలు - 10


## నిజామాబాద్ రైతుల పోరాటం

# ఆదర్శం

**కెసిఆర్‌కు దత్తపుత్రుడిగా మారిన కిషన్ రెడ్డి**

**అందుకే కెసిఆర్, కెటిఆర్‌లను కాపడుతున్నాడు**

**కాళేశ్వరంపై సిబిఐ విచారణకు ఆదేశించినా పట్టించుకోని కేంద్రం**

**ధర్మపురి అర్వింద్‌తో జిల్లాకు ఒరిగింది శూన్యం**

**బిజెపి, బిఆర్ఎస్‌లను నమ్ముకుంటే నట్టేట ముంచుతారు**

**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం**

**నిజామాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి**



**నిజామాబాద్,ఫిబ్రవరి 6 :** నిజామా బాద్ రైతుల పోరాటం దేశానికే ఆదర్శమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లోని వ్యవసాయం తెలంగాణకే కాదు, దేశానికే ఆదర్శమన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు అదనపు నిధులు ఇవ్వడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. నిజామాబాద్ జిల్లా బర్దిపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ సూచనలతో ఈ జిల్లాలో అభివృద్ధి పనులు చేస్తున్నాం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయబోతున్నాం. మన వాళ్లు కార్పొరేటర్లుగా ఉంటే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. నేను అందరివాడిని. నాకు కులం, మతం లేదు. ఈ జిల్లా గొప్ప నాయకులను అందించింది. మున్సిపల్ ఎన్నికల్లో విలక్షణమైన తీర్పు ఇవ్వాలి. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ మురికి కూపంగా మిగతా2లో...



## వైభవంగా గద్దర్ ఫిలిం అవార్డుల ఫంక్షన్

**న భూతో న భవిష్యత్తు అన్నట్టు నిర్వహిస్తాం**

**గద్దర్ ఆలోచనలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుంది**

**ప్రపంచ ఫిల్మ్ ఇండస్ట్రీ హబ్ గా హైదరాబాద్**

**సినిమా స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన భట్టి**

**హైదరాబాద్, 6 :** వచ్చే ఉగాది రోజున గద్దర్ ఫిలిం అవార్డుల ఫంక్షన్ కార్యక్రమాన్ని న భూతో న భవిష్యత్తు అన్న విధంగా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్వహించాలని ప్రపంచ ఫిలిం ఇండస్ట్రీ మొత్తం హైదరాబాద్ వైపు తిరిగి చూసేలా ఆ కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకా రాలను రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా అందిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం సాయంత్రం ప్రసాద్ లాబ్స్ లో గద్దర్ ఫిలిం అవార్డుల సందర్భంగా సినిమాల స్క్రీనింగ్ పక్రియ కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం ప్రారంభించారు.

మిగతా2లో...



## అండర్ 19 ప్రపంచకప్ ఛాంపియన్ భారత్

- **ఫైనల్లో భారత్ చేతిలో ఇంగ్లండ్ చిత్తు!**
- **100 పరుగుల తేడాతో గెలుపొందిన టీమిండియా**
- **411 పరుగులతో భారత జట్టు ఆల్‌టైమ్ రికార్డు**

పురుషుల అండర్-19 వన్డే వరల్డ్‌కప్‌లో భారత కుర్రాళ్లు టైటిల్ పట్టేశారు. తిరుగులేని ఆధిపత్యం చెలాయించిన భారత జట్టుకు ఆరో టైటిల్ కట్టబెట్టారు. ఇంగ్లండ్‌తో ఫైనల్లో ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(175) విధ్వంసక శతకంతో విరుచుకుపడగా.. బౌలర్లు ఇంగ్లండ్ బ్యాటర్లను బెంబేలెత్తించారు. అంబ్రిష్(3-56) విజృంభించగా100 పరుగుల తేడాతో ప్రత్యర్థిని మట్టికరిపించింది. 174కే ఏడు వికెట్లు పడినా.. టెయిలెండర్ ఫాల్క్‌నర్(115) వీరోచిత సెంచరీ బాదినా సరిపోలేదు. కనిష్క్ ఓవర్లో ఖిలాన్ పటేల్ డైవింగ్ క్యాచ్ అందుకోగా ఆరోసారి అండర్-19 ఛాంపియన్‌గా నిలిచింది టీమిండియా.ఇటీవల రైజింగ్ స్టార్స్ ఎమర్జింగ్ ఆసియా కప్, ఆసియా కప్‌లో తేలిపోయిన భారత జట్టు ఏనుగు కుంభస్థలాన్ని కొట్టింది. అజేయంగా అండర్ -19 ప్రపంచకప్ ఫైనల్‌కు దూసుకెళ్లిన టీమిండియా అదిరే ఆటతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసి టైటిల్‌ను ఒడిసిపట్టింది.

## మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీ

**- ముహూర్తం కోసం ఎదురుచూస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**




**హైదరాబాద్,ఫిబ్రవరి 6 :** మరో మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వెల్లడించారు. తన రాజకీయ భవిష్యత్తుకు సంబంధించిన కీలక నిర్ణయాన్ని సరైన సమయంలో తీసుకుంటానని చెప్పారు. మిగతా2లో...

## రెపోరేట్‌లో కానరాని

# మార్పులు

**- యధాతథంగా ద్రవ్యపరపతి విధానం**

**- ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా**



**ముంబై,ఫిబ్రవరి 6 :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వడ్డీరేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు. మునుపటి వడ్డీరేట్లను యథాతథంగా ఉంచింది. ఈ మేరకు శుక్రవారం ద్రవ్య పరపతి విధాన సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కేంద్రం బ్జడెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత ఆర్‌బీఐ నిర్వహించిన తొలి ద్వైమాసిక సమీక్ష ఇది. గత ఏడాది ఈ వడ్డీరేట్లను రిజర్వ్ బ్యాంక్ పలుమార్లు సవరించింది. 2025 ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోతపెట్టింది. మిగతా2లో...

## మున్సిపల్ ఎన్నికల్లో

# అత్యధిక స్థానాలు గెలుస్తాం

**పన్నుల్లో ప్రజలకు వెసలుబాటు కల్పిస్తాం**

**కోతులు, కుక్కల బెడదను నివారిస్తాం**

**మేనిఫెస్టో విడుదల చేసిన బిజెపి అధ్యక్షుడు రామ్**



**హైదరాబాద్,ఫిబ్రవరి 6 :** తెలంగాణ లో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో భాజపా విజయం సాధిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. భాజపా విజయం సాధిస్తే పెండింగ్‌లో ఉన్న పన్నుల్లో వెసులుబా టు కల్పిస్తామని, మోడ్రన్ మున్సిపా లిటీలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులను పారదర్శకంగా ఖర్చు చేస్తామన్నారు. అవినీతి రహిత మున్సిపాలిటీలే తమ లక్ష్యమని.. అవినీతికి పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. మిగతా2లో...

## టిటిడి ఇవోగా ముద్దాడ రవిచంద్ర బాధ్యతలు

**- శ్రీవారిని దర్శించుకున్నాక వేదాశీర్వచనం**



**తిరుమల,ఫిబ్రవరి 6 :** తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవోగా సీఎంవో ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం సతీసమేతంగా భూవరాహ స్వామిని దర్శించుకున్నారు. ఆ తర్వాత వైకుంఠం మిగతా2లో...



## రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో

# పడకండి

**- కార్యకర్తలకు కెటిఆర్ పిలుపు**

**హైదరాబాద్,ఫిబ్రవరి 6 :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల వేళ తమ ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్‌పై, ఆయన వ్యక్తిత్వం మీద రేవంత్ రెడ్డి విషం చిమ్ముతున్నాడని మండిపడ్డారు. ఇది కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు.. తెలంగాణ పోరాట చరిత్ర మీద జరుగుతున్న దాడి అని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల వేళ రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి అని తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చర్చ జరగాల్సింది మన వార్డుల్లో మౌలిక వసతుల మీద, రోడ్ల మీద, డ్రైనేజీల మీద, ఇంటింటికీ అందాల్సిన పథకాల మీద అని తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా మిగతా2లో...

## నేడు క్యాబ్ డ్రైవర్ల దేశవ్యాప్త సమ్మె

**- కనీస వేతనాల అమలుకు డిమాండ్**




**న్యూఢిల్లీ, 6 :** కనీస ఛార్జీలు, డ్రైవర్ల పని పరిస్థితులపై ఓలా, ఉబర్, ర్యాపిడో డ్రైవర్లు శనివారందేశవ్యాప్త సమ్మెకు దిగనున్నారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్ల యూనియన్‌తో పాటు వివిధ కార్మిక సంఘాల పిలుపుమేరకు ఈ సమ్మె నిర్వహిస్తున్నారు. కనీసం ఆరు గంటల

మిగతా2లో...

## ఫిరాయింపుల వ్యవహారంపై

# స్పీకర్ విచారణ

**- పటిషన్లపై తాజాగా సుప్రీం మరోమారు విచారణ**

**- మూడు వారాల్లో ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశం**



2లో

# నిజామాబాద్ రైతుల పోరాటం ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)

మారిందని మండిపడ్డారు. ధర్మపురి అర్వింద్‌ను ఎంపీగా రెండుసార్లు గెలిపించినా.. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదు. మోదీ మూడు సార్లు ప్రధానమంత్రి అయినా.. నిజామాబాద్ స్మార్ట్ సిటీ కాలేదు. మోదీ దగ్గర ఎంపీ అర్వింద్‌కు పరపతి ఉంటే నిజామాబాద్‌ను ఎందుకు స్మార్ట్ సిటీగా ప్రకటించలేదని ప్రశ్నించారు. కాళేశ్వరంలో ప్రాజెక్టులో అవినీతి జరిగిందని భాజపా చెప్పింది. ఆ కేసును సీబీఐకి అప్పగించాం ఏమైంది? కేసీఆర్, కేటీఆర్‌ను ఎప్పుడు అరెస్టు చేస్తారని భాజపాని అడుగుతున్నానని మరోమారు ప్రశ్నించారు. కెసీఆర్, కేటీఆర్‌ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాపాడుతున్నారు. కిషన్‌రెడ్డి.. కల్వకుంట్ల కిషన్‌రావుగా మారారని సీఎం విమర్శించారు. దత్తపుత్రుడు కిషన్ రెడ్డి, దొంగ పుత్రుడు కేటీఆర్ కలిసి కేసీఆర్ ను కాపాడుతున్నారుని ఆరోపించారు. కాళేశ్వరం కేసు సీబీఐ కి ఇస్తే 48 గంటల్లో కేసీఆర్ ను జైల్లో పెడతా మన్న కిషన్ రెడ్డి.. కాళేశ్వరం కేసును బీజేపీ ఎందుకు ముందుకు సాగనీయడం లేదు.. సీబీఐ విచారణ చేయాలని కోరినా ఇప్పుడు ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందే ..నిజామాబాద్ జిల్లాలో బీజేపీ, బీఆర్ఎస్ లను గెలిపిస్తే అభివృద్ధి జరగదని అన్నారు. బీజేపీనుంచి ఇద్దరు కేంద్ర మంత్రులన్నా.. నిధులు తెచ్చింది నిల్ అన్నారు. జిల్లా అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తోందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు గెలవాలంటే కాంగ్రెస్ ను గెలిపించుకోవాలన్నారు. అభివృద్దే లక్ష్యంగా నిజామాబాద్ జిల్లాలో అనేక సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశాం.. ఒక కార్పొరేషన్, ఏడు మున్సిపాలిటీలలోవెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు సీఎం రేంత్ రెడ్డి.రూ.600కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌నిర్మిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి 100 శాతం సహకరిస్తా..నిధులిచ్చే బాధ్యత నాది.. నిజామాబాద్ ను అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్,సలహాదారు సుదర్శన్ రెడ్డి, మంత్రులు,ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గద్దర్ ఫిలిం అవార్డుల ఫంక్షన్

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక మార్పు కోసం కలలను ఉపయోగించి, ప్రజల కోసం తన జీవితాన్ని ధారపోసిన మహానుభావుడు గద్దర్ అని ఆయన సేవలను డిప్యూటీ సీఎం కొనియాడారు. అందుకే ప్రజా ప్రభుత్వం ఆయన పేరిట సినిమా అవార్డులను ప్రారంభించింది ఇది రెండవ సంవత్సరం అని వివరించారు. వచ్చే ఉగాది పర్వదినం రోజు ఘనంగా గద్దర్ ఫిలిం అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ద్దర్ చివరి రోజుల్లో వారితో తాను ఎక్కువ కాలం గడిపానని, వారి స్టూడియోలో అనేక ప్రయోగాత్మక పాటలు పాడారని, చివరి రోజుల్లో గద్దర్ రికార్డింగ్ స్టూడియోలో ఎక్కువ రోజులు గడిపారని డిప్యూటీ సీఎం గుర్తు చేసుకున్నారు. తెలుగు సినీ పరిశ్రమలోని అన్ని విభాగాలకు అవార్డులను ఇవ్వబోతున్నట్లు తెలిపారు. హైదరాబాద్ కేవలం తెలుగు ఇండస్ట్రీకే కాదు భారతదేశంలోని వివిధ భాషలకు హైదరాబాద్ కేంద్రంగా మారాలని ప్రజా ప్రభుత్వం గొప్ప సంకల్పంతో పనిచేస్తుందని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో ఉండే వాతావరణ పరిస్థితులు, నిపుణులు, శాంతి భద్రతలు దేశంలోని మరే ఇతర నగరాల్లో లేవని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో ఉన్న సానుకూల వాతావరణాన్ని ఉపయోగించుకొని హైదరాబాదును ప్రపంచ సినీ కేంద్రంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక బ్లూ ప్రింట్ తయారు చేసుకుని ముందుకు పోతుందని తెలిపారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రితోపాటు, శాఖ మంత్రి వెంకట్ రెడ్డి గారు అందుబాటులో లేరు మీ అందరిని ప్రోత్సహించాల నేది మా అందరి ఏకైక లక్ష్యం అనే సందేశాన్ని మీ అందరికీ తెలియజేయవలసిందిగా తనకు తెలిపారని డిప్యూటీ సీఎం వివరించారు. గద్దర్ ఫిలిం అవార్డుల కార్యక్రమాన్ని ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు మనస్ఫూర్తిగా తీసుకొని బాధ్యతాయుతంగా ముందుకు వెళ్తున్నారని డిప్యూటీ సీఎం అభినందించారు. సినీ కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం, సినీ కార్మికుల కోసం, సినీ రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు చేయాలని ఆలోచనలను సైతం దిల్ రాజు తమతో పంచుకుంటున్నారని డిప్యూటీ సీఎం వివరించారు. జూరీ చైర్మన్ మణిశర్మ తెలియని వారు సినీ రంగంలో లేరని, తరతమ బేధాలు లేకుండా,

పారదర్శకంగా సినిమాలు చూడడమే కాదు నిష్పక్షపాతంగా అవార్డుల ఎంపిక కార్యక్రమాన్ని చేపట్టాలనీ చైర్మన్ తో పాటు జూరీ సభ్యులను కోరుతున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్డిసి చైర్మన్ దిల్ రాజు, స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మణిశర్మ, ఎఫ్డిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

కబ్జాలపై ఉక్కు పాదం మోపడంతో పాటు యువతకు వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ స్థానాలు గెలుచుకోవడమే లక్ష్యంగా కమలం పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావు మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను అధికారికంగా విడుదల చేశారు.ప్రధాన అంశాల్లో కోతులు, కుక్కల బెడద నివారణను చేర్చారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. మున్సిపల్ ఎన్నికల రాష్ట్ర సహ ఇన్‌ఛార్జిలు అశోక్ పర్ణామి, రేఖాశర్మతో కలిసి వికసిత తెలంగాణ.. భాజపా సంకల్ప పత్రం పేరుతో మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను రామచందర్ రావు విడుదల చేశారు.కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు భాజపాను చూసి భయపడుతున్నాయని అని రామచందర్ రావు అన్నారు. కేంద్రం.. తెలంగాణకు ఏం ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం రాష్ట్రానికి ఏం ఇచ్చిందో.. జిల్లాల వారీగా చెబుతామని, రేవంత్ రెడ్డి జిల్లాలకు ఏం ఇచ్చారో చెప్పగలరా అని సవాల్ విసిరారు. పోలీసులు భాజపా కార్యకర్తలపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం, మంచిర్యాలలో పార్టీ కార్యకర్తలపై కాంగ్రెస్ దాడులు చేసిందని మండిపడ్డారు. 100 శాతం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , దేవాల యాల రక్షణ,

మహిళల రక్షణ. మున్సిపాలిటీల్లో దోమలు, పందులు, కుక్కలు, కోతుల బెడద నివారణ. సమ్మిళిత, సుస్థిర అభివృద్ధి కోసం బీజేపీ మేనిఫెస్టో అంటూ రూపకల్పన తొలిసారి తెలంగాణలో అన్ని మున్సిపల్ వార్డుల్లో పోటీ చేస్తున్న బీజేపీ మెజారిటీ స్థానాల్లో కాషాయ జెండా ఎగురవేయాలని పార్టీ పట్టుదలతో ఉంది.

60 శాతానికి పైగా మున్సిపాలిటీలు,

కనీసం 5 కార్పొరేషన్లను దక్కించుకోవాలని టార్గెట్ పెట్టుకుంది. ఇందుకోసం స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కష్టపడుతున్నారు.

బీజేపీ యువ మోర్చాకు ఈ ఎన్నికల్లో ప్రత్యేక టాస్క్ ఇచ్చారు. జెన్-జీ టార్గెట్‌గా

ప్రచారంలో వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని దిశానిర్దేశర చేశారు.

# ఫిరాయింపుల వ్యవహారంపై స్పీకర్ విచారణ

## పటిషన్లపై తాజాగా సుప్రీం మరోమారు విచారణ

## మూడు వారాల్లో ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 6 :** తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణను సుప్రీంకోర్టు మూడు వారాల పాటు వాయిదా వేసింది. న్యాయస్థానంలో తాజాగా జరిగిన విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌లతో కూడిన ధర్మాసనం.. బీఆర్ఎస్, బీజేపీ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వద్ద విచారణ ప్రస్తుతం కొనసాగుతోందని కోర్టుకు స్పష్టం చేశారు. ఈ పక్రియ పూర్తి చేయడానికి మరో మూడు వారాల సమయం కావాలని ఆయన కోరారు.అసెంబ్లీ స్పీకర్‌కు ఇప్పటికే తగినంత సమయం ఇచ్చామని గతంలోనే గుర్తు చేసిన ధర్మాసనం, ఈసారి స్పీకర్ నిర్ణయం పాజిటివ్‌గా ఉండాలని స్పష్టం చేసింది. సింఘ్వీ విన్నపాన్ని మన్నిస్తూ, తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. ఆ సమయానికి స్పీకర్ తీసుకున్న నిర్ణయాల పూర్తి సమాచారాన్ని సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి కూడా ఈ వ్యవహారంలో స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను స్పీకర్ అమలు చేయలేదని మహేశ్వర్ రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆయన దాఖలు చేసిన ఈ ధిక్కరణ పిటిషన్‌ను కూడా ప్రధాన పిటిషన్‌తో కలిపి విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తాజా ఆదేశాలతో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మూడు వారాల గడువులోగా ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది. కోర్టు పర్యవేక్షణలో ఉన్న ఈ కేసు తెలంగాణ రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# ఎన్‌కౌంటర్‌లో కామారెడ్డి మావోయిస్ట్ మృతి



**నాగపూర్,ఫిబ్రవరి 6 :** మహారాష్ట్రలోని గడ్చిరోలిలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్ఘటనలో ఇప్పటి వరకు ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. భమ్రాగఢ్ తాలూకా ఫడేవా అటవీప్రాంతంలో గురువారం నుంచి భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య కాల్పులు జరుగుతున్నాయి. నిన్న ముగ్గురు మావోయిస్టులు మృతి చెందగా, ఇవాళ మరో నలుగురి మృతదేహాలను గుర్తించారు. మృతుల్లో గడ్చిరోలి డివిజన్ కమిటీ ముఖ్య నేత ప్రభాకర్ ఉన్నట్టు గుర్తించారు. అతడి స్వస్థలం తెలంగాణలోని కామారెడ్డి. మావోయిస్టు ప్రభాకర్‌పై రూ.50లక్షల రివార్డు ఉందని పోలీసులు వెల్లడించారు. ఎదురుకాల్పుల్లో ఒక పోలీసు అధికారి ప్రాణాలు కోల్పోగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి ఒక ఏకే-47 రైఫిల్‌తో సహా పలు ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# తెలంగాణలో పవన్ ప్రచారం రద్దు

**నల్లగొండ,ఫిబ్రవరి 6 :** తెలంగాణలో జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన రద్దు అయ్యింది.. ఆదివారం నల్గొండలో బీజేపీ తరఫున మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పవన్ కల్యాణ్ పాల్గొంటారని ముందే ప్రకటించింది తెలంగాణ బీజేపీ.. అయితే, తాజాగా పవన్ పర్యటన రద్దు అయినట్టు వెల్లడించింది.. ఏపీలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు.. వ్యక్తిగత కారణాలతో పవన్ పర్యటన రద్దయ్యిందని ప్రకటించింది బీజేపీ.. ఇక, తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో 336 వార్డుల్లో జనసేన పార్టీ తరఫున అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.. ఈ నెల 11వ తేదీన జరగనున్న తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా 336 వార్డుల్లో జనసేన పార్టీ పోటీ చేస్తున్నట్టు పార్టీ ప్రకటించింది.. ఇందుకు సంబంధించి పార్టీ అభ్యర్థుల ః-ఫారమ్‌లు దాఖలు చేయగా, స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను ఆమోదించారు. ఈ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులు గాజు గ్లాస్ గుర్తుపై పోటీ చేయనున్నారని పార్టీ వెల్లడించింది..

# రెపోరేట్‌లో కానరాని మార్పులు

(మొదటి పేజీ తరువాయి)

ఆ తర్వాత డిసెంబర్‌లో మరో పావు శాతం తగ్గించింది. దాంతో గత ఏడాది మొత్తంగా రెపో రేటు 1.25 శాతం వరకు దిగొచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 7.4 శాతం వృద్ధి నమోదవుతుందని ఆర్బీఐ అంచనా వేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27) తొలి త్రైమాసికంలో 6.9 శాతం, రెండో త్రైమాసికంలో 7 శాతం వృద్ధి నమోదవ్వొచ్చని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 2.1 శాతంగా ఉండొచ్చని తెలిపింది. అదేవిధంగా 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 4 శాతం, రెండో త్రైమాసికంలో 4.2 శాతం ద్రవ్యోల్బణం నమోదు కావచ్చని అర్బీఐ అంచనా వేసింది. కాగా జనవరి చివరి నాటికి ఫారెక్స్ నిల్వలు 723.8 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వ్యవస్థలో ద్రవ్య లభ్యత రోజువారీ సగటున రూ.75 వేల కోట్లుగా ఉంది.

# టిటిడి ఇవోగా ముద్దాడ రవిచంద్ర బాధ్యతలు

(మొదటి పేజీ తరువాయి)

క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయంలోకి వెళ్లిన ఆయన.. రంగనాయకుల మండపంలో ఇన్‌ఛార్జ్ ఈవోగా బాధ్యతలు స్వీకరించి శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం రవిచంద్ర మీడియాతో మాట్లాడుతూ.. శ్రీవారి భక్తుడిగా ఎంతో మందికి సేవచేసే భాగ్యం దక్కిందన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వం, భక్తుల నమ్మకాన్ని నిలబెడతానని స్పష్టం చేశారు. టీటీడీ బోర్డు, అధికారులతో పాటు అందరి సలహాలు, సూచనలు తీసుకుని సమన్వయంతో ముందుకు సాగుతానన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా ఉండేలా పరిపాలన కొనసాగిస్తానని చెప్పారు. తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వివాదం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం.. టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌ను బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రికి ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న ముద్దాడ రవిచంద్రకు టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. సీఎంవో ముఖ్య కార్యదర్శిగా ఉంటూనే టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవో బాధ్యతలనూ రవిచంద్ర నిర్వర్తించనున్నారు.

# నేడు క్యాబ్ డ్రైవర్ల దేశవ్యాప్త సమ్మె

(మొదటి పేజీ తరువాయి)

పాటు డ్రైవర్లు ఈ సమ్మెలో పాల్గొంటారని కార్మిక సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. సమ్మె కారణంగా దేశవ్యాప్తంగా క్యాబ్, ఆటో, బైక్ ట్యాక్సీ సేవలకు అంతరాయం ఏర్పడనుంది. సమ్మెలో పాల్గొనే డ్రైవర్ల సంఖ్యను బట్టి ఆయా ప్రాంతాల్లో సేవల్లో సమ్మె తీవ్రత కనిపించనుంది. కనీస ఛార్జీలు, గిగ్ వర్కర్ల పని పరిస్థితులను నిరసిస్తూ ఈ ఆందోళన చేపడుతున్నట్లు తెలంగాణ గిగ్ అండ్ ఎ÷-లాట్‌ఫామ్ వర్కర్ల యూనియన్ పేర్కొంది.క్యాబ్ సేవలను నియంత్రించేందుకు తీసుకొచ్చిన మోటార్ వెహికల్ అగ్రిగేటర్ గైడ్‌లైన్స్, 2025 ఉన్నప్పటికీ ఆయా ఎ÷-లాట్‌ఫామ్స్ మాత్రం ఇష్టానుసారం ఛార్జీలు నిర్ణయిస్తున్నాయని కార్మికసంఘాలు పేర్కొంటున్నాయి. కాబట్టి ప్రభుత్వమే జోక్యం చేసుకుని కనీస ఛార్జీలను నిర్ణయించాలని డిమాండ్ చేస్తున్నాయి. ప్రైవేటు వాహనాలను కమర్షియల్ అవసరాలకు వినియోగించడంపై చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు. డ్రైవర్ల ఆదాయానికి రక్షణ కల్పించడంతో పాటు, పని పరిస్థితుల మెరుగు కోరుతూ ఈ సమ్మె చేపడుతున్నారు. గతేడాది ఫిబ్రవరిలో దేశవ్యాప్తంగా ఫుడ్ డెలివరీ, క్విక్‌కామర్స్ వర్కర్లు సమ్మె చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో కేంద్రం చొరవ తీసుకుని 10 నిమిషాల డెలివరీ హామీని తొలగించాలని ఆయా కంపెనీలకు సూచించింది. దీంతో బ్లింకిట్, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్, జెప్టో 10 నిమిషాల హామీని తొలగించాయి.

# మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీ

(మొదటి పేజీ తరువాయి)

తనకు సెంటిమెంట్ ఎక్కువన్న ఆమె.. మంచి మూహూర్తం కోసం ఎదురు చూస్తున్నానని తెలిపారు. కొంత కాలం గడిచిన తర్వాత తన బలం ఏంటో అందరికీ అర్థమవుతుందని కవిత వ్యాఖ్యానించారు. ప్రజలే తనను నాయకురాలిగా తీర్చిదిద్దాలని, వారి మద్దతే తనకు అసలైన బలమని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌తో తనకు ఒరిగిందేమీ లేదని స్పష్టం చేసిన కవిత.. భవిష్యత్తులో తన రాజకీయ ప్రయాణం పూర్తిగా ప్రజల మద్దతుపైనే ఆధారపడి ఉంటుందన్నారు.ఈ క్రమంలోనే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ఎందుకు ప్రచారం చేయడం లేదని కవిత ప్రశ్నించారు. జాగృతి సంస్థ పోటీ చేస్తున్న ప్రాంతాల్లో హరీశ్ రావు ఎందుకు తిరుగుతున్నారని నిలదీశారు. అలాగే కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గానికే ఎందుకు పరిమితమయ్యారని ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. తనపై విమర్శలు చేస్తున్న వారిపై కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'గుంటనక్క, గూఢచారి' వంటి పేర్లు వారికి నప్పుతాయి కాబట్టే అలా పిలుస్తున్నాన న్నారు. రాజకీయాల్లో విమర్శలు సహజమేనని, కానీ వ్యక్తిగత ఆరోపణలు చేస్తే తాను కూడా మౌనంగా ఉండబోనని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో తన రాజకీయ వ్యూహం మరింత స్పష్టంగా ఉంటుందని, కొత్త పార్టీ ప్రకటనతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలవుతుందని కవిత చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇదిలావుంటే ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై జాగృతి అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

# రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. పద్నాలుగేళ్ల సుదీర్ఘ పోరాటంతో, ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించి మన స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన నాయకుడు కేసీఆర్. ఒక తండ్రిలా ఈ రాష్ట్రాన్ని అక్కున చేర్చుకుని, పడావు పడ్డ తెలంగాణను ప్రగతి బాటలో నడిపించిన మహోన్నత శిల్పి కేసీఆర్. కానీ, నేడు అధికారం చేతిలో ఉందనే అహంకారంతో, తన వైఫల్యాలను, తన ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ మీద, ఆయన వ్యక్తిత్వం మీద విషం చిమ్ముతున్నాడు. ఇది కేవలం ఒక వ్యక్తి మీద దాడి కాదు.. తెలంగాణ పోరాట చరిత్ర మీద జరుగుతున్న దాడి అన్నారు. రేవంత్ రెడ్డి 'తిట్ల ట్రాప్'లో పడకండి! మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చర్చ జరగాల్సింది మన వార్డుల్లో మౌలిక వసతుల మీద, రోడ్ల మీద, డ్రైనేజీల మీద, ఇంటింటికీ అందాల్సిన పథకాల మీద. కానీ రేవంత్ రెడ్డి తెలివిగా తన బూతు పురాణంతో అసలు చర్చను పక్కదోవ పట్టిస్తున్నాడు. ఈ విషపు వలలో మనం పడకూడదు. మన చర్చ, మన నిలదీత కేవలం ప్రజల కన్నీటి మీదనే ఉండాలి.ఒక్కటంటే ఒక్కటి కూడా పూర్తిగా అమలు కాని ఆరు గ్యారంటీల గురించి నిలదీయండి. ఆ నమ్మకద్రోహం మీద యుద్ధంలా చర్చను మార్చండి అంటూ పిలుపునిచ్చారు. మన దృష్టిని ప్రజల సమస్యల మీదనే ఉంచుదాం.. మనకు ప్రాణసమానమైన తెలంగాణను ప్రజాస్వామ్యాన్ని కంటికి రెప్పలా కాపాడుకుందాం అని కెటిఆర్ అన్నారు.

# రేవంత్‌పై ఎన్నికల పిటిషన్

## - రేవంత్ అభ్యర్థనకు హైకోర్టు తిరస్కరణ

**హైదరాబాద్,ఫిబ్రవరి 6** హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఎదురుదెబ్బ తగిలింది. తనపై నమోదైన క్రిమినల్ కేసులను కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. 2023 లో భూపాలపల్లిలో జరిగిన బహిరంగ సభలో తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు కేసులు నమోదు కాగా, వాటిని రద్దు చేయాలంటూ సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అయితే ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని పేర్కొన్న న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేస్తూ, తదుపరి విచారణను ఈ నెల 21వ తేదీకి వాయిదా వేసింది.

# ధనస్వామ్య పురతంత్రం

పురవీధుల్లో మైకుల మోతలు
శుష్క వాగ్దానాల సునామీలు
తెల్ల దుస్తుల ముసుగులో..
నల్లధనం నదీ ప్రవాహాలు !

సంపన్నుల కోట్ల బస్తాలే..
పుర పోరుకు కనీస అర్హత ..
రేపటి అవినీతి అక్రమార్జనకు..
నేడు పెట్టుబడుల వెల్లువలు !

కాసుల మూటల చుట్టు..
పరిభ్రమిస్తున్న పుర ఎన్నికలు
ధనస్వామ్య దరువుల హోరులో..
బేజారు ఓటరు మహాశయులు !

లక్షల కాసుల గింజలు వెదజల్లి..
ఓట్ల పంటను తెగ్గోసుకొని..
కోట్లు కొల్లగొట్టే రాక్షస కుతంత్రాలు
ధనబలాఢ్యుల శత వక్ర బుద్ధులు !

సోమ్ములు కుమ్మరించి కుర్చీ చేరడం
ఏరు దాటాక తెప్ప తగిలేయడం
పురవీధుల్లో గుప్పుమంటున్న మత్తులు
జనతంత్రాన్ని శాసిస్తున్న నోట్లు !

తిలా పాపం తలా కొంచెం మోస్తూ..
పార్టీలన్నీ ప్రజాస్వామ్య వృక్షాన్ని..
పక్కున నవ్వుతూ పరిహాసం చేస్తూ..
అవినీతి గొడ్డలితో తెగనరుకుతున్నారు !

అయోమయంలో ఓటరు దేవుళ్లు
సొమ్మసిల్లుతున్న ప్రజాస్వామ్య విలువలు
వికటాట్టహాసం చేస్తున్న ధనస్వామ్యం
బిత్తర పోతున్నది అశేష జనతంత్రం !

మధుపాళీ

## కలుగొట్ల పర్యటనలో ముఖ్యమంత్రి ఆదోని జిల్లాపై ప్రకటన చేయాలి -- మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు జేఏసీ వినతి



**ఆదోని డివిజన్ వార్తలు** తీరనున్న జేఏసీ నిరీక్షణ.. సీఎం అపాయింట్‌మెంట్ కల్పిస్తామని హామీ ఇచ్చిన మంత్రి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదోని జిల్లా అంశంపై ఎలా స్పందిస్తారో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామ పర్యటనకు వస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని, ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. శనివారం ఆదోనిలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి మరియు జిల్లాల పునర్విభజన కమిటీ చైర్మన్ అనగాని సత్యప్రసాద్‌ను జేఏసీ నాయకులు కలిసి ఆదోని జిల్లా అంశం ఫైల్ అందజేశారు. ఆదోనిని జిల్లా కేంద్రంగా చేయాలన్న దశాబ్దాల డిమాండ్‌ను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, జేఏసీ ప్రతినిధులతో సీఎంకు భేటీ ఏర్పాటు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కలుగొట్ల పర్యటన సందర్భంగా ఆదోని జిల్లా ఏర్పాటుపై ఏదైనా కీలక ప్రకటన చేస్తారని ఈ ప్రాంతంలోని ఐదు నియోజకవర్గాల (ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆలూరు, పత్తికొండ) ప్రజలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారని జేఏసీ నాయకులు పేర్కొన్నారు. ఆదోని జిల్లా అయితేనే ఈ పశ్చిమ ప్రాంతం అభివృద్ధి పథంలో పయనిస్తుందని, పాలన ప్రజలకు చేరువవుతుందని వారు వివరించారు. మంత్రి సానుకూల స్పందన పట్ల జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి పర్యటన సఫలం కావాలని, అదే సమయంలో ఆదోని జిల్లా కల సాకారం కావాలని ఆకాంక్షించారు

## ఏ.సర్టిఫికెట్ ప్రాక్టికల్ ఎక్జామ్ నిర్వహణ కార్యక్రమం





**వార్తలు ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చేని రాంబాబు ఫిబ్రవరి 6** నందిగామ పట్టణంలోని ఈరోజు న ఏ.సర్టిఫికెట్ ప్రాక్టికల్ ఎక్జామ్ నిర్వహణ గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు నందు విజ్ఞాన్ హై స్కూల్ ఎన్ సీసీ.కేడెట్లు 23 మంది మరియు కంచికచర్ల విజయరాణి హై స్కూల్ ఎన్.సీసీ.కేడెట్లు 49 మంది మొత్తం 72 మంది.ఎన్.సీసీ కేడెట్లకు ఎ.సర్టిఫికెట్ ప్రాక్టికల్ ఎక్జామ్ నిర్వహించటం జరిగింది. 17 ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ పర్యవేక్షణలో డ్రిల్ టెస్ట్, వెపన్ టెస్ట్ , మ్యాప్ రీడింగ్ మొదలగు అంశాలలో జీ.సీ . పాండే మరియు సుబేదార్ మేజర్ అనిల్ కుమార్ దహియా, పిఐ స్టాఫ్ సుబేదార్ ఎం.కే.మూర్తి , నాయబ్ సుబేదార్ సావంత్ , హావల్దార్ మిత్రా బహదూర్ గురుమ్, హావల్దార్ సి.యం. హన్స్ ధా, హవల్దర్ కే. చెంచయ్య, జీసీఐ సీచ్ .సత్యవేణి , ఆధ్వర్యంలో ఈ ప్రాక్టీకల్ ఎక్జామ్ జరిగింది. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ స్కూల్ ఎన్ సీసీ ఆఫీసర్ కే.గురవయ్య విజయరాణి ఎన్ సీసీ ఆఫీసర్ టీ/ఓ ఎం.రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## పుప్పాల వారి గూడెం లో రి సర్వే.



**ఏలూరు జిల్లా స్టాఫ్ రిపోర్టు వార్తలు ప్రతినిధి 6:** రీ సర్వే జరిగిన పుప్పాల వారి గూడెం గ్రామంలో ఫైనల్ గ్రామ సభ నిర్వహించి వచ్చిన విస్తీర్ణం చదువు వినిపించడం జరిగినది ఈ గ్రామ సభ లో తహశీల్దార్ నజిముల్లా షా గారు రీ సర్వే డి.టీ నాగబాబు గ్రామ రెవెన్యూ అధికారులు సర్వేయర్ మరియు గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొని యున్నారు

## ఆదోని ప్రాంత ప్రజలకు ఈ రోజు బ్లాక్ డే



**ఆదోని డివిజన్ వార్తలు:**ఆదోని జిల్లా కోసం ప్రజాస్వామ్యబద్ధంగా ముఖ్యమంత్రి కి వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన జేఏసి నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. కొంతమందిని కర్నూలు జిల్లా ఎస్పీ గారు ఆదోని మూడవ పట్టణ పోలీసు స్టేషన్ సిఐ ముఖ్యమంత్రితో కల్పిస్తామని మోసపూరితంగా తీసుకెళ్లి ఎమ్మిగనూరు రూరల్ పోలీస్ స్టేషన్లో బంధించడం ఘోరమైనచర్య. మరి కొంతమంది ప్రజాస్వామ్య బద్దంగా ముఖ్యమంత్రి నీ కలవడానికి వెళ్లిన వారిని ముఖ్యమంత్రి సభాస్థలి మరియు సమీపంనే అరెస్టు చేయడం చాలా బాధాకరము. ప్రజాస్వామ్యంలో ప్రజలకు ముఖ్యమంత్రిని కలిసి హక్కు లేదా అని ప్రశ్నిస్తున్నాము. ఆదోని జిల్లా అనేది ఐదు నియోజకవర్గాల సెంటిమెంటు. ఆదోని జిల్లా సెంటిమెంటును ముఖ్య మంత్రి గారు ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర ప్రభుత్వం గౌరవించాలని కోరుతున్నాము. ముఖ్యమంత్రి గారు స్పందించి తీసుకుని ఆదోని జిల్లా ఏర్పాటుకై అడుగులు వేయాలని లేనిచో ఉద్యమం మరింత తీవ్రత రూపం దాలుస్తుందని హెచ్చరిస్తున్నాము. నిర్భంధించబడిన మరియు అరెస్ట్ అయిన వారిలో రఘురామయ్య, నూర్ అహ్మద్, కృష్ణమూర్తి గౌడ్, కమతం వెంకటేశ్, సుజ్ఞానమ్మ, కోదండ, దస్తగిరి నాయుడు, సత్యనారాయణ రెడ్డి , కామళే గణేష్, భాస్కర్ యాదవ్ యువజన మరియు విద్యార్థి సంఘాల నాయకులు షాహిద్ ఆఫ్రిది, శేఖర్ , ఖాజా, రాజీవ్, సాబిర్,రమేష్,శేఖర్, కృష్ణ, రఘు, ఉదయ్, దస్తగిరి, రాము, ఉరుకుందు, రంగన్న తదితరులు ఉన్నారు.

# ప్రపంచ మానవాళిని నిడిపించే ఏకైక ఇంధనమే 'ప్రేమ'

### (07-14 ఫిబ్రవరి "వాలంటైన్స్ వారోత్సవాలు" సందర్భంగా)

ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా పాశ్చాత్య దేశాల్లో ప్రారంభమైన "వాలంటైన్స్ వారోత్సవాలు" ప్రతి ఏట ఫిబ్రవరి 07 నుంచి 14 వరకు నిర్వహించడంతో పాటు చివరి రోజు 14 ఫిబ్రవరిన "వాలంటైన్స్ దినం" లేదా "ప్రేమికుల దినం"గా కూడా పెద్ద ఎత్తున పాటించడం నేటి డిజిటల్ యువతకు అలవాటుగా మారింది. "ప్రేమ", "ఆప్యాయత"లే అమూల్య ఇంధనాలుగా ప్రపంచ మానవాళి శాంతియుతంగా గడుపుతున్నది. శిశువుకు తొలి "ప్రేమ"ను పరిచయం చేస్తుంది అమ్మ. చిరునవ్వుల శిశువు నాన్న "ఆప్యాయత"ను రుచి చూస్తుంది. అమ్మనాన్నలతో ప్రారంభమైన "ప్రేమానురాగాలు", అనంత "ఆప్యాయత"లు క్రమంగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల వరకు విస్తరించి జీవితాన్ని సుసంపన్నం చేస్తుంది. ప్రేమ నిండిన హృదయాల్లో ద్వేషానికి తావు లేదు. ప్రేమానురాగాల రుచి చూడలేని అభాగ్యుల జీవితాలు గాఢాంధకారంలోనే ముగుస్తాయి. మానవ సంబంధాలతో మొదలైన "ప్రేమలు" చెట్లు, పువ్వులు, పెంపుడు జంతువులు, ఆట వస్తువులు, పుస్తకాలు లాంటి వాటి వరకు విస్తరించి వ్యక్తి జీవితంలో రంగుల సింగిడి రుచిని చూపిస్తాయి. కౌమార దశలో అబ్బాయికి అమ్మాయిని చూసినా, అమ్మాయి అబ్బాయిని చూసినా ఏదో తెలియని వ్యతిరేక ధృవాల ఆకర్షణ ప్రేమ పేరుతో ప్రారంభమవుతుంది.

వాలంటైన్ లేదా ప్రేమికుల వారోత్సవాలు:
యుక్తవయస్సు రాగానే అబ్బాయి, అమ్మాయిల మధ్య ప్రేమ చిగురించి, అద్వితీయ స్నేహం మొదలై, ఇద్దరు ఒకరినొకరు అర్థం చేసుకొని పెళ్లి పీటల వరకు చేరి ఏకం అవుతారు. ఇలాంటి "ప్రేమ", "ఆప్యాయత"లే యువ జంట ఏకం కావడానికి, మరో కుటుంబం ప్రారంభం కావడానికి మూలంగా నిలుస్తూ సుసంపన్న వైవాహిక జీవితాలు వెలుస్తాయి. ఇలా యువ ప్రేమికుల మధ్య మొలిచిన ప్రేమలు, చిగురించి వారు వివాహబంధంతో ఏకం కావడానికి వేదికగా "వాలంటైన్స్ లేదా ప్రేమికుల వారోత్సవాలు" దోహదపడుతున్నట్లు వివరించబడింది. ఈ ఏడు రోజుల ప్రేమికుల వారోత్సవాల్లో ఒక్కో రోజుకు ఒక ప్రత్యేకత ఆపాదించబడింది.

07 ఫిబ్రవరి : గులాబీల దినం (రోజ్ డే)
08 ఫిబ్రవరి : ప్రతిపాదించు దినం (ప్రపోజ్ డే)
09 ఫిబ్రవరి : చాకొలేట్ దినం (చాకోలెట్ డే)
10 ఫిబ్రవరి : టెడ్డీ బేర్ దినం (టెడ్డీ బేర్ డే)
11 ఫిబ్రవరి : వాగ్దాన దినం (ప్రపోజ్ డే)
12 ఫిబ్రవరి : ఆలింగన దినం (హగ్ డే)
13 ఫిబ్రవరి : ముద్దుల దినం (కిస్ డే)
14 ఫిబ్రవరి : వాలంటైన్స్ లేదా ప్రేమికుల దినం (వాలంటైన్స్ డే)

వాలంటైన్స్ వారోత్సవాల్లో తొలి రోజు 07 ఫిబ్రవరిన యువ జంట ఒకరినొకరు గులాబీలను ఇచ్చిపుచ్చుకొని తమ తమ ప్రేమను వ్యక్తం చేసుకోవడం జరుగుతుంది. రెండవ రోజు 08 ఫిబ్రవరిన ఒకరినొకరు తమ ఇష్టాన్ని, ప్రేమను ప్రకటిస్తూ ప్రతిపాదించుకుంటారు. 10 ఫిబ్రవరి రోజున టెడ్డీ బేర్లను పరస్పరం ఇచ్చిపుచ్చుకొని మరింత దగ్గరవుతారు. 11 ఫిబ్రవరి రోజున ఇరువురు ప్రేమను వ్యక్తం చేస్తూ వాగ్దానం చేసుకుంటారు. 12 ఫిబ్రవరి రోజున తొలి శారీరక స్పర్శ అనుభవాన్ని పొందుతూ ఆలింగనం చేసుకుంటారు. 13 ఫిబ్రవరి రోజు దగ్గరైన యువ జంట తొలిసారి ముద్దులు పెట్టుకోవడం జరుగుతుంది. వారోత్సవాల చివరి రోజు 14 ఫిబ్రవరి రోజుల "వాలంటైన్స్ లేదా ప్రేమికుల దినం" పాటిస్తూ విడదీయరాని ప్రేమానుబంధాలను, అనంత ఆప్యాయతలను వ్యక్తం చేసుకుంటూ ఇద్దరు కలిసి ఒక్కరిగా మారడం, వివాహం వరకు వెళ్లడం జరుగుతుంది.

14 ఫిబ్రవరి – వాలంటైన్స్ లేదా ప్రేమికుల దినం :
రోమన్ కాథలిక్ చర్చ్‌కు చెందిన సేయింట్ వాలంటైన్ చొరవతో యువ ప్రేమికులను ఏకం చేయడం, ప్రేమకు పట్టాభిషేకం చేయడాని తన ప్రాణాలను సహితం అర్పించడం జరిగింది. ఈ రోజున యువ జంట ఒకరినొకరు మనసు విప్పి తమ ప్రేమానురాగాలను అప్యాయతలనుధైర్యంగా వ్యక్తం చేసుకోవడాన్ని ప్రోత్సహిస్తారు. రోమన్ యువ సైనికులు పెళ్లిళు చేసుకోవడాన్ని నిషేధించారు నాటి రోమన్ చక్రవర్తి క్లాడియస్–2. చక్రవర్తి విధించినా వివాహ నిషేధాజ్ఞలను బేఖాతరు చేస్తూ ప్రేమకు పట్టం కట్టడానికి పూనుకొన్న సేయింట్ వాలంటైన్ ఆ యువ జంటలను ఏకం చేస్తూ పెళ్లి పీటల వరకు తీసుకురావడం జరిగింది. తన నిషేధాజ్ఞలకు విరుద్ధంగా యువ సైనికులకు వివాహాలు చేసిన సేయింట్ వాలంటీన్‌కు క్రీ. శ. 14 ఫిబ్రవరి 269న మరణ శిక్ష విధించడంతో సేయింట్ వాలంటీన్ అమరత్వం పొందారు. తన ప్రాణాలకు తెగించి ప్రేమికులను ఏకం చేయడానికి కృషి చేసిన సేయింట్ వాలంటీన్ వర్ధంతి 14 ఫిబ్రవరి రోజున "వాలంటీన్స్ లేదా ప్రేమికుల దినం" నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది.

ప్రేమలు మూడుముళ్ల బంధంగా మారాలి:
భారతీయ సంస్కృతిలో ఇలాంటి పాశ్చాత్య పోకడలకు ఆదరణ తక్కువ. పాశ్చాత్య దేశాల యువతలో తల్లితండ్రులకు తెలియకుండా ఇలాంటి ప్రేమలు వ్యక్తం చేసుకోవడం ప్రేమికులకు సర్వసాధారణం. కొన్ని సందర్భాల్లో యువ ప్రేమికుల జంట కొంత సమయం ఉభయుల అంగీకారంతో తర్వాత విడిపోవడం కూడా సులభంగా జరుగుతుంది. సనాతన భారతంలో ప్రేమించుకున్న యువతీయువకులు రోడ్లు, పార్కులు, పబ్బుల్లో తమ ప్రేమలను వ్యక్తం చేసుకోకుండా ఒక పద్ధతిలో కుటుంబ సభ్యుల సమక్షంలో వివాహాలు నిశ్చయం చేసుకొని మంగళ సూత్రాల మూడు ముళ్లు పడిన అనంతరం మాత్రమే ఆలింగనాలు, ముద్దుల వర్షాలు లాంటి శారీరక స్పర్శలకు అనుమతి ఇవ్వబడుతుంది. అయినప్పటికీ నేటి ఆధునిక డిజిటల్ భారతీయ యువత ప్రేమకు, కామానికి తేడా తెలియకుండానే క్షణాల్లో ప్రేమించుకోవడం, ఆలింగన ముద్దుల హద్దులు దాటడం, అన్ని రకాల శారీరక సుఖాలను అనుభవించడం, అటు పిమ్మట వాయు వేగంగా విడిపోవడం కూడా చూస్తున్నాం. తల్లితండ్రులు కుదిర్చిన వివాహాలు కాని ప్రేమ పెళ్ళిళ్ళు కాని ఒకరినొకరు పూర్తిగా అర్థం చేసుకున్న తర్వాతనే యువ ప్రేమికుల జంట వివాహ బంధంతో ఏకం కావాలని, తమ వైవాహిక జీవితాన్ని ఆసాంతం ఆస్వాదించాలని, ఆదర్శ జంటగా ఆనంద హరివిల్లుల కుటుంబ జీవనం గడపాలని కోరుకుందాం. కామ ఆకర్షణకు, అంతరంగిక ప్రేమకు తేడాను అర్థం చేసుకొని సన్మార్గంలో తమ జీవితాలను కొనసాగించాలని మార్గనిర్దేశనం చేద్దాం. మూడుముళ్ల బంధాలు మూడు రోజుల్లో విడిపోయి, ఆరు రోజుల్లో విడాకుల వరకు పోకుండా యువ భారతం తమ వైవాహిక జీవితాలకు కట్టుబడి అందమైన కుటుంబ భవిష్యత్తును కనులారా అనుభవించి తరించాలని కోరుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# 'పరీక్షా పే చర్చా' - రేపటి తరం నిర్మాణ వేదిక

### (06 జనవరి 2026 రోజు 9వ విడత "పరీక్షా పే చర్చా" కార్యక్రమానికి స్పందనగా)

దేశవ్యాప్తంగా ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, తల్లితండ్రులు ఎదురు చూస్తున్న వార్షిక కార్యక్రమంగా మన గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించే "పరీక్షా పే చర్చా లేదా పిపిసి (పరీక్షలపై చర్చ)" వేదిక అందరి మన్ననలు పొందుతున్నది. యువభారత రేపటి పౌరుల సక్రమ నిర్మాణానికి, రాబోయే వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఈ కార్యక్రమం ఉత్ప్రేరకంగా పని చేస్తున్నది. దేశవ్యాప్తంగా 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీవిద్యార్థులు పాల్గొంటున్న "పరీక్షా పే చర్చా" 2018 ఫిబ్రవరి 16న ప్రారంభమైంది. 10 ఫిబ్రవరి 2025 రోజు నిర్వహించిన 8వ విడత పరీక్షా పే చర్చా కార్యక్రమంలో 3.53 కోట్ల మంది యువత పాల్గొని అత్యధిక ఆన్‌లైన్ నమోదు పొంది 'గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్'లో చోటు సాధించింది. 06 ఫిబ్రవరి 2026 ఉదయం 10 గంటలకు దేశ ప్రధానమంత్రి నిర్వహించిన 9వ విడత 'పరీక్షా పే చర్చా' కార్యక్రమంలో 4.5 కోట్ల విద్యార్థులు, 24.8 లక్షల ఉపాధ్యాయులు, 6.15 లక్షల తల్లితండ్రులు ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు. కోయంబత్తూర్, ఛత్తీస్‌గఢ్, రాయ్‌పూర్, దేవ్ మోగ్రా, గువాహటీల నుంచి ఈ కార్యక్రమం ఆన్‌లైన్‌లో నిర్వహించడం, అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులు నేరుగా చూడగలగడం, ప్రేరణ పొందడం జరుగుతోంది.

'పరీక్షా పే చర్చా' సమోన్నత లక్ష్యాలు:
రాబోయే వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి సంబంధించిన పలు అంశాలను మోదీ వాక్కుల రూపంలో ఈ వేదిక వివరిస్తున్నది. మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రచించిన "ఎగ్జాం వారియర్స్" అనే పుస్తకం ప్రేరణగా ఈ కార్యక్రమం లక్ష్యంగా పెట్టుకుంది. 06 ఫిబ్రవరి 2026న నిర్వహించిన కార్యక్రమంలో పరీక్షల సమయంలో విద్యార్థులు ఎదుర్కొనే అర్థం లేని భయాలు, అనవసర ఒత్తిడి, అసంబద్ధ అనుమానాలు లాంటి అంశాల పట్ల సరైన సమాధానాలను నేరుగా మోదీ ద్వారా పొందడం జరిగింది. సానుకూల దృక్పథం పెంపొందించుకోవడం, పట్టుదలతో చదవడం, ఏకాగ్రతను పెంచుకోవడం, సమయపాలన పాటించడం, మానసిక ఆరోగ్యం పొందడం, ఆత్మవిశ్వాసం పెంచుకోవడం, ఉన్నత లక్ష్యాలను సాకారం చేసుకోవడానికి క్రమశిక్షణతో చదవడం, ప్రశాంతంగా పరీక్షా హాలులోకి ప్రవేశించడం లాంటి అంశాల పునాదిగా కొనసాగిన ఈ కార్యక్రమం ఫలితంగా ఉత్తమ ఫలితాలు పొందడం జరుగుతుందని తెలిపారు. పరీక్షలు ధైర్యంగా రాయడానికి కావలసిన మానసిక ప్రశాంతతలు, సరైన చిట్కాలు, పోషకాహార ప్రాముఖ్యత, అందరి నుంచి విని మనదైన శైలిలో సాగడం, విద్యతో పాటు నైపుణ్యాలు నేర్చుకోవడం, జీవన నైపుణ్యాలు అలవరచుకోవడం లాంటి పలు ఆసక్తికరమైన సూచనలు, విద్యార్థులు అడిగిన ప్రతి ప్రశ్నలకు మోదీ ధీటైన సమాధానాలు, బాల కవుల కవితలు, పిల్లలు గీసిన బొమ్మలు, పాడిన పాటలతో ఈ కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా, ఆచరణ యోగ్యంగా కొనసాగడం ద్వారా పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంచడానికి, ఉత్తమ ఫలితాలను చేజిక్కించుకోవడానికి విద్యా మంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ "పరీక్షా పే చర్చా" కార్యక్రమం చక్కగా ఉపయోగపడుతున్నది.

"మన్ కీ బాత్" : మోదీ మనసులో మాట:
03 అక్టోబర్ 2014 రోజు భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన మరో వినూత్న కార్యక్రమం "మన్ కీ బాత్ (మనసులో మాట)" ద్వారా ఆల్ ఇండియా రేడియోలో ప్రసారం అయ్యింది. అప్పటి నుంచి ప్రతి నెల చివరి ఆదివారం రోజు ఉదయం 11 గంటలకు ఈ రేడియో ప్రసారం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా 23 జాతీయ భాషలు, 31 మాండలికాల్లో ప్రసారం అవుతున్నది. వీటికి తోడుగా ఇంగ్లీష్‌తో పాటు 11 అంతర్జాత భాషల్లో కూడా ప్రసారం కావడం విశేషం. 30 ఏప్రిల్ 2023 రోజు 100వ మన్ కీ బాత్ ప్రసారం అయ్యింది. 25 జనవరి 2026 రోజు నిర్వహించనున్న మన్ కీ బాత్ కార్యక్రమం 130 ఎపిసోడ్‌గా నిలువనుంది. 27 జనవరి 2015 రోజు ప్రసారమైన మన్ కీ బాత్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నాటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా హాజరు కావడం, 19 సెప్టెంబర్ 2019 రోజు లా మంగేష్కర్ ప్రత్యేక అతిథిగా హాజరు కావడం గమనార్హం. ప్రతి మాసం ప్రసారం అవుతున్న ఈ రేడియో కార్యక్రమంలో కనీసంగా 23 కోట్ల మంది వింటున్నారు. సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అంశాలపై ప్రజలతో నేరుగా కనెక్ట్ కావడం వల్ల ప్రజలు చైతన్యవంతమగు కావడం, ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిపించడం, ప్రత్యేక అర్హతలు ఉన్న పౌరులను ప్రస్తావించడం, గ్రామీణులతో నేరుగా మాట్లాడడం, స్ఫూర్తిదాయక కథలు చెప్పడం, విజయ రహస్యాలను ప్రస్తావించడం, స్వచ్ఛ భారత్/బేటీ బచావో బేటీ పడావో/ఆత్మ నిర్భర్ భారత్ లాంటి అంశాలను వివరించడం, నైపుణ్యాల వృద్ధి ఆవశ్యకతను వివరించడం, యువతను మేల్కొల్పడం లాంటి లక్ష్యాలను ఈ కార్యక్రమం సుసాధ్యం చేస్తున్నది.

భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఓ ప్రత్యేకమైన వ్యక్తిత్వం కలిగిన ధీరుడు. దేశాభివృద్ధికి గట్టి పునాదులు వేస్తూ, వికసిత్ భారత్ కలల సాకారానికి ప్రజలను భాగస్వామ్యం చేయడానికి తన వంతు విలక్షణ కార్యక్రమాలను నిర్వహించడం శుభ పరిణామం. శాస్త్ర సాంకేతిక విప్లవ ఫలాలను వినియోగించుకుంటూ ప్రతి నెల ఒకసారి రేడియో ద్వారా, ప్రతి ఏట ఫిబ్రవరి మాసంలో "పరీక్షా పే చర్చా" నిరాటకంగా అనర్గళంగా నిర్వహించడం సముచితం, అద్వితీయం, అమోఘం, అనుసరణీయం, అభినందనీయం. మన నరేంద్రుడు చూపిన మార్గంలో పిల్లలు వార్షిక పరీక్షలు రాసి తమ ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని కోరుకుందాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# కరీంనగర్ పట్టణ అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**కేంద్రం ఇచ్చిన స్మార్ట్ సిటీ నిధులతోనే పట్టణ రూపురేఖలు మారాయి...**
**కరీంనగర్ నగరపాలక సంస్థ ను గతంలో కాంగ్రెస్ , బిఆర్ఎస్ లకు అప్పగిస్తే చేసిన అభివృద్ధి శూన్యం ...**
**బిజెపి అభ్యర్థులను జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించండి... కరీంనగర్ అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం అండగా ఉంటుంది.**
**50 వ డివిజన్ బిజెపి అడ్డ... బోయినపల్లి ప్రవీణ్ కుమార్ ను ఆశీర్వదించి గెలిపించండి...**
**బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి..**



**కరీంనగర్** పట్టణ అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆ దిశలోనే కరీంనగర్ కు స్మార్ట్ సిటీ హోదా ఇచ్చిందని, కేంద్రం ఇచ్చిన నిధులతోనే పట్టణ రూపురేఖలు మారాయని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. కరీంనగర్ పట్టణం 50 డివిజన్లో శుక్రవారం రోజున బిజెపి కార్పొరేటర్ అభ్యర్థి బోయినపల్లి ప్రవీణ్ కుమార్ తో కలిసి మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి పట్ల కాంగ్రెస్ , బిఆర్ఎస్ లు నిర్లక్ష్యంగా వ్యవహరించాయన్నారు. కరీంనగర్ నగర పాలక సంస్థ ఆవిర్భా అనంతరం కాంగ్రెస్ కు అధికారం అప్పుచెప్పిన, గతంలో రెండు పర్యాయాలు బిఆర్ఎస్ కు పట్టణాన్ని అప్పగిస్తే పట్టణ అభివృద్ధి కోసం చేసిందేమీ లేదని విమర్శించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ బి ఆర్ ఎస్ చేతిలో ఉన్నా, కార్పొరేషన్ లో బిజెపి అధికారంలో లేకపోయినా కరీంనగర్ పట్టణం అభివృద్ధి చెందాలనే ఏకైక సంకల్పంతో మోడీ ప్రభుత్వం కరీంనగర్కు స్మార్ట్ సిటీ హోదా ఇచ్చిందని తెలిపారు. కరీంనగర్కు స్మార్ట్ సిటీ హోదా లభించిన అనంతరం కేంద్ర ప్రభుత్వం వందల కోట్ల నిధులను పట్టణ అభివృద్ధి కోసం కేటాయించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి కోసం ఇచ్చిన నిధులతోనే పట్టణ రూపురేఖలు మారాయన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి జరగబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కరీంనగర్లో బిఆర్ఎస్ కు ఓటు వేయడం దండగన్నారు. ఆరూ గ్యారెంటీలు, అడ్డగోలు హామీలతో ప్రజానీకాన్ని మోసం చేసిన కాంగ్రెస్ కి ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. మోసానికి బ్రాండ్ అంబాసిడర్ గా కాంగ్రెస్ మారిందని, అలాంటి కాంగ్రెస్కు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. 2014 లో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం పట్టణాల అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తుందన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమన్నారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ సహాయ సహకారాలతో , కేంద్ర ప్రభుత్వం నిధులతో మున్సిపాలిటీలను అభివృద్ధి చేసే బాధ్యత బిజెపి తీసుకుంటుందని, జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు ఆకాశం ఇవ్వాలని కోరారు. బి, ఆర్ ఎస్ ,కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసిగిపోయి ఉన్నారని , ప్రజలంతా నేడు బిజెపి వైపు చూస్తున్నారన్నారు. కరీంనగర్ లోని 50 వ డివిజన్ బిజెపి అడ్డ అన్నారు. ఇక్కడ డివిజన్ నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న బోయిన్పల్లి ప్రవీణ్ కుమార్ ను ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు. కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరవేసే లక్ష్యంగా బిజెపి శ్రేణులు పనిచేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ సారథ్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం

**వార్తలు ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా స్టాప్ రిపోర్టర్ చేని రాంబాబు ఫిబ్రవరి 6** జగయ్యపేట మండలం అనుమంచిపల్లి గ్రామంలో అపూర్వ స్పందన లభించింది.సమాజంలోని ప్రతి పౌరుడు ఆరోగ్యంగా ఉండాలి, సంతోషంగా జీవించాలనే మహత్తర సంకల్పంతో, విలువలతో కూడిన వైద్య సేవలను ప్రజలందరికీ అందించాలనే లక్ష్యంతో జయప్రద ఫౌండేషన్ నిరంతరం సేవలందిస్తోంది. ఆ లక్ష్య సాధనలో భాగంగా జగ్గయ్యపేట మండలం అనుమంచిపల్లి గ్రామంలో ఈరోజు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది.ఈ వైద్య శిబిరానికి గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి తమ ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన శిబిరంలో మొత్తం 790 మంది వైద్య సేవలను వినియోగించుకున్నారు.నేత్ర వైద్య శిబిరంలో 362 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 238 మందికి కళ్లద్దాలు అవసరమని గుర్తించబడింది. అలాగే 81 మంది కంటి శుక్లాలు, పొరలు వంటి సమస్యలతో బాధపడుతున్నట్లు వైద్యులు నిర్ధారించారు. వీరందరికీ జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళ్లద్దాలు ఉచితంగా అందించబడతాయి. కంటి శుక్లాలు, పొరల సమస్యలు ఉన్న వారికి రేపు ఉదయం (6వ తేదీ) విజయవాడలోని శంకర్ నేత్ర చికిత్సాలయంలో ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు







తెలియజేయబడింది.జనరల్ మెడిసిన్ విభాగంలో 310 మందికి వైద్య సేవలు అందించబడగా,415 మందికి షుగర్ పరీక్షలు,790 మందికి బీపీ పరీక్షలు,205 మందికి హెచ్బీ రక్త పరీక్షలు నిర్వహించ బడ్డాయి.అవసరమైన వారందరికీ మందులు పూర్తిగా ఉచితంగా అందించబడినవి.దంత వైద్య శిబిరంలో 120 మందికి దంత పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్సలతో పాటు మందులు కూడా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరాం శిబిర కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు, కృష్ణా ఫార్మర్స్ సొసైటీ అధ్యక్షులు యానాల గోపీచంద్, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి అప్పన రమణయ్య, జిల్లా అంగన్వాడి కార్యదర్శి గద్దె రాజ్యలక్ష్మి, గ్రామ పార్టీ అధ్యక్షులు బొలిగొర్ల కోటేశ్వరరావు, చెరుకూరి లవయ్య, వైకుంఠపు నవీన్, సర్పంచ్ పానుగంటి లక్ష్మీ త్రివేణి, చంద్రశేఖర్, తక్కెళ్లపాడు సర్పంచ్ కస్తుర్తి శ్రీనివాసరావు, బలబద్రు గురు ప్రసాద్, ఇంటూరి రఘు, షేక్ అక్బర్ తదితర నాయకులు వివిధ హోదాలలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.ఈ వైద్య శిబిరానికి సహకరించిన సచివాలయ సిబ్బంది, వివోఏలు, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్పీలు, ఆశా కార్యకర్తలు, ఫౌండేషన్ వాలంటీర్లు మరియు కార్యక్రమం విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ జయప్రద ఫౌండేషన్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తోంది .

## జగ్గయ్యపేట మండలంలోని 28 మందికి 10,98,844 (పది లక్షల తొంభై ఎనిమిది వేల ఎనిమిది వందల నలభై నాలుగు రూపాయలు) సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**వార్తలు ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా స్టాప్ రిపోర్టర్ చేని రాంబాబు ఫిబ్రవరి 6** జగ్గయ్యపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 28 మంది తీవ్ర అనారోగ్యాల కారణంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో శస్త్ర చికిత్సలు చేయించుకున్నారు.వీరికి సంబంధించిన మెడికల్ బిల్లులను స్థానిక నాయకుల ద్వారా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకురాగా, ఆయన తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధికి సిఫార్సు చేశారు.దీంతో సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన మొత్తం 10,98,844 విలువైన చెక్కులను ఈరోజు ఎమ్మెల్యే కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోం దని, ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. పేదలు, రైతులు, మహిళలు, యువతకు అండగా నిలిచే విధంగా ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోం దన్నారు. ముఖ్యంగా ఆరోగ్యం, విద్య, సాగునీరు, రహదారులు,




తాగునీరు వంటి ప్రాథమిక అవసరాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు.అదేవిధంగా జగ్గయ్యపేట నియోజకవర్గంలో కూడా అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతు




న్నాయని ఎమ్మెల్యే తెలిపారు. రహదారుల విస్తరణ, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, విద్యుత్ సదుపాయాల మెరుగుదలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా అనారోగ్యం తో బాధపడు తున్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల సమస్య లు తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారానికి ప్రయత్ని స్తామని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న కూటమి నాయకులు పాల్గొన్నారు

# మంగొల్లు గ్రామంలో జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ

**మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ జయప్రద ఫౌండేషన్ చైర్మన్ దశరథ జనార్ధన్ చేతుల మీదుగా**

**వార్తలు ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా స్టాప్ రిపోర్టర్ చేని రాంబాబు ఫిబ్రవరి 6** వాత్సవాయి మండలం మంగొల్లు గ్రామంలో జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ .... రాజకీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మంగొల్లు గ్రామంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది.ఈ శిబిరంలో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లజోళ్ళ అవసరమైన 227 మంది లబ్ధిదారులకు జయప్రద ఫౌండేషన్ చైర్మన్ దశరథ జనార్ధన్ చేతుల మీదుగా ఉచితంగా కళ్లజోళ్ళు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డీడీ జనార్ధన్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో



పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండడం ఎంతో అవసరమని అన్నారు. ముఖ్యంగా కంటి సమస్యలతో బాధపడుతున్నవారికి సమయానికి పరీక్షలు చేసి కళ్లజోళ్ళు అందించడం వల్ల వారి జీవన నాణ్యత మెరుగుపడుతుందని తెలిపారు. జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ సమాజంలోని ప్రతి వర్గానికి అండగా నిలుస్తామని ఆయన హామీ



ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వైద్యులు, వాలంటీర్లు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అలాగే,“ ఆరోగ్యమే అసలైన సంపద ” అని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడి నందుకు నిర్వాహకులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

# 11.33 కోట్లు నిధులతో జగ్గయ్యపేట నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధి సంతోషదాయకం

**ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**

**వార్తలు ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా స్టాప్ రిపోర్టర్ చేని రాంబాబు ఫిబ్రవరి 6** జగయ్యపేట పట్టణంలోని ఈరోజు న.పంచాయతీరాజ్ శాఖ ద్వారా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని 7 రహదారుల అభివృద్ధి పనుల కోసం రూ.11.33 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తమ నివాసంలో నిర్వహించిన సమావేశంలో, నియోజకవర్గ ప్రజల తరపున గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక



ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా రహదారుల అభివృద్ధికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు కావడం ఆనందకరమని తెలిపారు. ఈ రహదారుల అభివృద్ధితో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు రైతులు, వ్యాపారులు, విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మౌలిక సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు. అలాగే ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు బలమైన మద్దతు అందిస్తున్న ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి కూడా ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తోందని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వడ్లమూడి రాంబాబు, నెల్లూరి శ్రీనివాసరావు, చిట్టూరి రమేష్, చావా నాగేశ్వరరావు, చెన్న బాలకృష్ణ, గుడారు పేరయ్య, మల్లెబోయిన జ్వాల తదితరులు పాల్గొన్నారు.

# గుడిపాడు లో స్కూల్ అండ్ కాలేజీ బస్సు బోల్తా


**ఏలూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వార్తలు ప్రతినిధి6:**ఏలూరు జిల్లా చాట్రాయి మండలం లో ఈరోజు ఉదయం మర్ల పాలెం గుడిపాడు కి మధ్యలో విస్సన్నపేట శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థలకు చెందిన స్కూల్ అండ్ కాలేజీ బస్సు బోల్తా పడి పలువురు విద్యార్థులకు గాయాలతో పాటు చేతులు విరిగాయి. ఒక విద్యార్థికి పళ్ళు కూడా విరిగాయి. పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించడం వల్లే ఈ ఘటన జరిగిందని. అక్కడ ఉన్న పలువురు గ్రామస్తులుఅభిప్రాయం వ్యక్తం చేశారు.





# శ్రీ అమ్మవారి చిన్న తిరునాళ్ళ మహోత్సవము- కార్యక్రమం

**తిరుపతమ్మ అమ్మవారి ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు ఈవో.బి. మహేశ్వర్ రెడ్డి మరియు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమేష్ బాబు మరియు పాలకవర్గ సభ్యులు**



**వార్తలు ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా స్టాప్ రిపోర్టర్ చేని రాంబాబు ఫిబ్రవరి 6** పెనుగంచిప్రోలు గ్రామంలో ని శ్రీ తిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరుపతమ్మ తిరుణాల మహోత్సవ కార్యక్రమాలు ది.4.03.2026 బుధ వారము ఉ.గం.06.19 ని.లకు అఖండ జ్యోతి స్థాపన ది.5.03.2026 గురువారం రా.గం.07.02 ని.లకు శ్రీ అమ్మవారి రథోత్సవం (గ్రామోత్సవం) ది.6.03.2026 శుక్రవారంరా.గం. 10.02 ని.లకు శ్రీ అమ్మవారి దివ్య ప్రభోత్సవం (ప్రభ శ్రీ అమ్మవారి దేవస్థానము ప్రాకారము చుట్టూ తిరుగును) ది.7.03.2026 శనివారం సా.గం.07.32 ని.లకు కొల్లా వారి పుట్టింటి పసుపు, కుంకుమ బండ్లు అమ్మవారి పుట్టిన ఊరు అనిగండ్లపాడు నుండి పెనుగంచిప్రోలు క్షేత్రము నకు వచ్చును ది.08.03.2026 ఆదివారము ఉ.గం.05.30 ని.లకు భక్తుల బోనాల సమర్పణ శ్రీ అమ్మవారి చిన్న తిరునాళ్ళ పూర్తి ఇవి వినిపించుకో చిన్న తిరుణాల కార్యక్రమాలు జరుగుతున్న దేవస్థానం నం ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు ఈవో బీ మహేశ్వర్ రెడ్డి మరియు ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమేష్ బాబు మరియు పాలకవర్గ సభ్యులు తెలియజేసినారు

# ట్రాఫిక్ పై దృష్టి సారించండి.

**రాయదుర్గం వార్తలు ప్రతినిధి ఫిబ్రవరి 6:**రాయదుర్గం పట్టణంలో అవసరమైన చోటు స్పీడ్ బ్రేకర్ లు లేవు. అవసరం లేనిచోట మాత్రం వైసిపి కౌన్సిలర్ చెప్పాడంటూ స్పీడ్ బ్రేకర్ లు ఇటీవలే వేశారు..వేల మంది విద్యార్థులు చదువుతున్న గర్ల్స్ హైస్కూల్, కాలేజీ దగ్గర, అలాగే కణేకల్లు రోడ్డు జూనియర్ కళాశాల దగ్గర స్పీడ్ బ్రేకర్ గానీ జీబ్రా మార్కింగ్ గానీ లేవు. ప్రభుత్వ ఆసుపత్రి ముందు కూడా ఇదే పరిస్థితి. శుక్రవారం ఉదయం గర్ల్స్ హైస్కూల్ గేటు ముందే వేగంగా బైక్ పై వచ్చిన ఓ యువకుడు కళాశాల కు వెళ్లే అమ్మాయి ని ఢీకొన్నాడు. ఆ యువకుడు సైతం కింద పడి ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.చావుబతుల మధ్య ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఆలోచించాలి. పట్టణంలో అవసరమైన చోట మాత్రమే స్పీడ్ బ్రేకర్లు అవికూడా నిబంధనల మేరకు స్లోప్‌గా వేయాలి.అలాగే జీబ్రా మార్కింగ్ లు అవసరమైన చోట వేయాలి. రోడ్డు మీదకు వచ్చి ట్రాఫిక్ కి అంతరాయంగా బండ్లు, ఆటోలు పెట్టే వారిపై చర్యలు తీసుకోవాలి. వినాయక కూడలి, బళ్ళారి రోడ్డు లో పరిస్థితి చెప్పక్కర లేదు. ప్రైవేట్ బస్సుల పార్కింగ్ కారణంగా నిరంతరం ట్రాఫిక్ జామ్‌తో ఆ రోడ్డులో వెళ్లాలంటే నరకయాతన తప్పదు.ప్రజాప్రతినిధులు,పోలీసుల వాహనాలు సైతం ఆ ట్రాఫిక్ లో ఇరుక్కు పోయిన సంఘటనలు చాలానే ఉన్నాయి. దయచేసి ట్రాఫిక్ సమస్య పై దృష్టి సారించండి.

## ముఖ్యమంత్రిని కలిసి వేదవతి ప్రాజెక్టు త్వరగా పూర్తి చేయాలని వినతిపత్రం ఇచ్చిన కర్నూలు ఎంపీ



**ఎమ్మిగనూరు వార్తలు:** కర్నూలు జిల్లాలో నెలకొన్న పలు సమస్యలను కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు గారు రాష్ట్ర ముఖ్యమంత్రి,చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లారు...మీ భూమి మీ హక్కు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణి కార్యక్రమంలో భాగంగా కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల కు విచ్చేసిన సీఎం చంద్రబాబు గారికి హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికిన ఎంపీ నాగరాజు గారు , ఈ మేరకు సమస్యల పై వినతి పత్రం సమర్పించారు.. జిల్లాలో సాగు, తాగు నీరందించే వేదవతి ప్రాజెక్టు ను త్వరగా నిర్మించాలని, అలాగే పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాలలో జల్ జీవన్ మిషన్ ను అమలు చేసి సురక్షితమైన తాగు నీటి ని అందించాలని, ఇక ఆంధ్రప్రదేశ్ కర్ణాటక రాష్ట్రాల మధ్య అంతర్ రాష్ట్ర కనెక్టివిటీని పెంచే కర్నూలు బళ్ళారి జాతీయ రహదారిని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారిని ఎంపీ నాగారాజు గారు కోరారు.

## తట్టివారిపల్లి లో అంగరంగ వైభవముగా అక్కదేవతల పూజా కార్యక్రమము...





**తంబళ్లపల్లి వార్తలు, ప్రతినిధి 6::**కురబలకోట మండలం, నందిరెడ్డివారిపల్లి గ్రామ పరిధిలోని తట్టివారిపల్లిలో అక్కగార్ల పూజను తట్టివారిపల్లి పెద్దల సమక్షంలో గ్రామ ప్రజలు, యువత అందరూ కలిసికట్టుగా అంగరంగ వైభవంగా బ్రహ్మాండంగా నిర్వహించారు.ఈ పూజకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు తండోపతండాలుగా వచ్చి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి, దేవుడి తరపున తట్టివారిపల్లి ప్రజలు ఏర్పాటు చేసిన అన్నప్రసాదాన్ని స్వీకరించారు.అక్కదేవతల పూజ సందర్భంగా ఏర్పాటు చేసిన నృత్యాలు, పాటలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలను ఆస్వాదిస్తూ, అక్కడే చాలాసేపు గడిపి భక్తి ఆనందాలతో తిరిగి వెళ్లారు.తట్టివారిపల్లి ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అక్కదేవతల పూజను కురబలకోట మండలం పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు, రాజకీయ నేతలు పాల్గొని హృదయపూర్వక పొగడ్త లతో ముంచేత్తారు....

## పద్మశ్రీ శ్రీ మందకృష్ణ మాదిగ అన్నగారి వారియర్స్ టీం తాడిపత్రి





**వార్తలు తాడపత్రి ప్రతినిధి** ఈరోజు 06/02/2026 అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం యాడికి మండలం హెడ్ క్వార్టర్ నందు భారత రాజ్యాంగం నిర్మాత భారత రత్న అవార్డు గ్రహీత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి నూతన విగ్రహ నీ ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి గారు ఆవిష్కరించడం జరిగినది ఈకార్యక్రమంలోపాల్గొన్న మండలంలోని ఈ విధ శాఖ అధికారులతో పద్మశ్రీ శ్రీ మందకృష్ణ మాదిగ అన్నగారి వారియర్స్ టీం తాడిపత్రి మీ.ఎంపీ పుల్లయ్య మాదిగ తాడిపత్రి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు

# ఇంటి పన్నుల వసూళ్లను వేగవంతం చేయండి

-- డిప్యూటీ ఎంపీడీవో గఫూర్



**రామసముద్రం,ఫిబ్రవరి06, (వార్తలు ప్రతినిధి)**రామసముద్రం గ్రామ పంచాయతీ నందు శుక్రవారం ఇంటి పన్నుల వసూలను మరియు ఫ్యామిలీ సర్వేను డిప్యూటీ ఎంపీడీవో గఫూర్ పంచాయతీ కార్యదర్శి మునుస్వామి నాయక్ తో కలసి పరిశీలించారు. ఇంటి పన్నుల వసూళ్లను వేగవంతం చేసి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# వాహనంతో సహా 35 లక్షలు విలువచేసే ఎర్రచందనం స్వాధీనం మరియు స్మగ్లరు అరెస్ట్.



**వై.వి. పాలెం, ఫిబ్రవరి 6:(వార్తలు)** తిరుపతి జిల్లా అటవీశాఖాధికారి వి.సాయిబాబా వారి ఆదేశాల మేరకు భాకరాపేట రేంజ్ అటవీక్షేత్రాధికారి ఎన్.వెంకటరమణకు 05.02.2026 వ తేదీ సుమారు 11.00 గంటలకు, ఉస్తికాయలపెంట అడవికి దగ్గరలో ఉన్న పరిసర ప్రాంతాల నుండి వాహనంలో తమిళనాడు రాష్ట్రానికి ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతుందని వచ్చిన అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు రేంజ్ సిబ్బంది, బేస్ క్యాంపు మరియు స్ట్రైక్ ఫోర్స్ ప్రొటెక్షన్ వాచర్స్, ఉస్తికాయలపెంట బీట్ పరిధిలో ప్రసాద్ నగర్ దగ్గర కాపుకాయుచుండగా, 06.02.2026 వ తేదీ తెల్లవారుజామున సుమారు 04.00 గంటలకు అనుమానిత వాహనం రావడం గమనించి వాహనంను ఆపడానికి ప్రయత్నించగా, డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా యల్లమంద జంక్షన్ వైపుకు అత్యంత వేగముతో వెళ్లగా, వెంటనే ఫారెస్ట్ సిబ్బంది అప్రమత్తమై సినీ పక్కీలో వాహనమును వెంబడించి ఎస్.వై.బి ఎల్లమంద మ్యాంగో మండి దగ్గర ఆసామీ డ్రైవర్ వాహనము నుంచి దూకి పారిపోవడానికి ప్రయత్నించగా, సిబ్బంది అత్యంత చాకచక్యంతో డ్రైవర్ ను అరెస్ట్ చేసి, అశోక్ లేలాండ్ దోస్త్ వాహనం మరియు 763 కిలో ల ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడమైనది. స్వాధీనం చేసుకొన్న వాహనం మరియు ఎర్రచందనం దుంగల విలువ సుమారు. రూ.35,00,000/- మతింపు వేయడమైనది. పట్టు బడిన ముద్దాయి చిత్తూరు జిల్లా గుడిపాల మండలానికి చెందిన జే.పవన్ గా గుర్తించడమైనది భాకరాపేట రేంజ్ అటవీక్షేత్రాధికారి ఎన్. వెంకటరమణ తెలిపారు. పై దాడిలో ఎఫ్.ఎస్.ఓ బి.మునిస్వామి నాయక్, ఎఫ్.బి.ఓ లు కే.లక్ష్మీ ప్రసాద్, ఎం ఎల్.సదాశివయ్య, టి.రాజేష్ కుమార్, జి. ప్రదీప్ చంద్, జే.బి.నిఖిల్, బేస్ క్యాంప్ మరియు స్ట్రైక్ ఫోర్స్ ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లపై శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో సమీక్ష సమావేశం





**శ్రీ కాళహస్తి,(వార్తలు) ఫిబ్రవరి 06:** శ్రీకాళహస్తిలో నిర్వహించిన సమీక్ష లో పాల్గొన్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి మహాశివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ప్రత్యేక సమీక్ష సమావేశం ఆలయానికి విచ్చేసిన మంత్రి ఆనంకు ఘన స్వాగతం పలికిన ఆలయ అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు మంత్రి ఆనం ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి ఆశీర్వచనం అందించిన వేద పండితులు అనంతరం మహాశివరాత్రి పర్వదినం రోజున లక్షలాది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి ఆనం భక్తుల క్యూలైన్ నిర్వహణ, దర్శన వేగవంతం, ప్రసాద పంపిణీ, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్య ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అదేశం ఆలయ పరిసరాల్లో ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, భక్తుల భద్రత కోసం పోలీసు శాఖతో సమన్వయం చేయాలని సూచన అత్యవసర వైద్య సేవలు, అంబులెన్సులు, ఫైర్ సేఫ్టీ చర్యలు సిద్ధంగా ఉంచాలని సంబంధిత శాఖలను సూచించిన మంత్రి ఆనం మహిళలు, వృద్ధులు, దివ్యాంగ భక్తులకు ప్రత్యేక దర్శన సౌకర్యాలు కల్పించాలని మంత్రి అదేశం.సమీక్ష సమావేశం లో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ హరి జవహర్లాల్, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఆలయ చైర్మన్ కొట్టె సాయి,కార్య నిర్వహణ అధికారి బాపిరెడ్డి,తదితర ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహారాజశ్రీ, గౌరవనీయులైన పెద్దపప్పూరు మండల అభివృద్ధి



**వార్తలు తాడపత్రి ప్రతినిధి** అధికారి గారి దివ్య సన్నిధికి పెద్దపప్పూరు మండల భారత కమ్యూనిస్టు పార్టీ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు రాసుకున్న అర్జీ విషయం: మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనుల కు రోజు ఎంతమంది శ్రామికులు వస్తే అంతా మంది.శ్రామికులకు పని కల్పించాలికల్పించవలసిందిగా వినతి.ఎంపీడీవో మేడమ్ గారికి నమస్కారం,నేను ఎమ్మార్పీఎస్. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్. టీ ఆదినారాయణ మాదిగ. మండల సిపిఐ కార్యదర్శిచింతా పురుషోత్తం, అవిస కరువురుము తెలియజేయడమేమనగా . మండలంలోని పేద రైతులు, కూలీలు, గ్రామీణ ప్రజలు ఉపాధి హామీ పనులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రస్తుతం మండలంలోని అనేక గ్రామాలలో ఉపాధి హామీ పనులు సరిగా ప్రారంభించకపోవడంతో కూలీలు ఉపాధి లేక వలసలు వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది. కావున ఉపాధి హామీ పనులు సరిగా ప్రారంభించకపోవడంతో కూలీలు ఉపాధి లేక వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. కావున వెంటనే మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద పనులు ప్రారంభించి ప్రతి కూలీకి పని కల్పించాలని మా పార్టీ తరఫున మరియు ప్రజల తరఫున డిమాండ్ చేస్తున్నాము ఇట్టు భారత కమ్యూనిస్టు పార్టీ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి చింతా పురుషోత్తం పెద్దపప్పూరు మండల సిపిఐ కార్యదర్శి మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపాధి హామీ సంతకాలు

# ఏ ఐ టెక్నాలజీని విద్యార్థులు అందిపుచ్చుకోవాలి - ఎంపీ పుట్టా మహేష్ కుమార్

.. కృత్రిమ మేధ ప్రపంచ భవిష్యత్తును శాసించబోతోంది.. ఎంపీ
.. ఏఐ నైపుణ్యాలతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు.. ఎంపీ పుట్టా మహేష్ కుమార్
.. విద్య, ఉపాధి అవకాశాల్లో ఏలూరు విద్యార్థులు ముందుండాలనే లక్ష్యంతోనే ఏ ఐ పాఠాలు.
.. నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐ ల్యాబ్ ను ప్రారంభించిన ఎంపీ.



**ఏలూరు ఫిబ్రవరి 06.(వార్తలు ప్రతినిధి)**ఏఐ నైపుణ్యాలను నేర్చుకుని దేశంలో, రాష్ట్రంలో ఏలూరు విద్యార్థులు అందరికంటే ముందు ఉండాలనే ఉద్దేశంతో ఏ ఐ లాబ్స్ ఏర్పాటుపై దృష్టి పెట్టామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం ఉంగుటూరు నియోజకవర్గం నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏ ఐ కంప్యూటర్ ల్యాబ్ ను ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ.. ఏలూరు పార్లమెంటు నియోజకవర్గంలోని యువతకు విద్యతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలకు ఉపయోగపడే విధంగా కృత్రిమ మేధ నైపుణ్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఏ ఐ లాబ్స్ ను ప్రోత్సహిస్తున్నామన్నారు. విద్యార్థి దశలోనే యువతకు ఏఐ నైపుణ్యాలు అందించేందుకు ఏలూరు పార్లమెంట్ పరిధిలో 7 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, 4 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ కంప్యూటర్ ల్యాబులు ఏర్పాటు చేయించే కార్యక్రమం చేపట్టామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారి విజన్ కు అనుగుణంగా, ఏలూరు పార్లమెంటు పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ) నైపుణ్యాలు నేర్పించి వారికి ఉన్నతమైన భవిష్యత్తు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తున్నానని చెప్పారు. తాను చదువుకునే సమయంలో కంప్యూటర్ నేర్చుకున్నానని, ఇప్పటి విద్యార్థులు కంప్యూటర్ తో పాటు ఏ ఐ పరిజ్ఞానాన్ని పొందవలసిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో జాబ్ స్కిల్స్ లో ఏ ఐ పరిజ్ఞానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రాబోవు రోజుల్లో రోబోలు, ఏఐ ద్వారానే అన్ని పనులు చేసే పరిస్థితి రాబోతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత ఐటీ విద్యా మంత్రి నారా లోకేష్ ల పట్టుదలతో అమరావతిలో ఏర్పాటు కాబోతున్న క్వాంటమ్ వ్యాలీతో ఏపీ రూపు రేఖలు మారనున్నాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. టెక్నాలజీ, స్టార్టప్, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి అమరావతిలో ప్రారంభించ బడిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సేవలను ఉపయోగించు కోవాలని ఎంపీ సూచించారు. టెక్నాలజీ ఉపయోగించుకుని కొత్త ఆవిష్కరణలు చేసే ప్రతిభ గల విద్యార్థులు ముందుకు వస్తే టాటా ఇన్నోవేషన్ సెంటర్ కి పంపించడం ద్వారా వారి కలలు నెరవేర్చేందుకు కృషి చేస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ ఇచ్చారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని విద్యార్థులు మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా సరికొత్త నైపుణ్యాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థాయిలకు ఎదగాలని కోరుకుంటున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, స్థానిక నేతలు, ఓ ఆర్ ఆర్ సి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు నేహా భండారి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రైతాంగానికి తీవ్ర నష్టం కలిగించే అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలి

ఏకపక్ష ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ కు ఎం. నాగులపల్లిలో పాడి, మొక్కజొన్న రైతులు తీవ్ర నిరసన..
మోడీ, ట్రంప్ దిష్టిబొమ్మలు దహనం చేసి అన్నదాతలు ఆగ్రహం..





**ద్వారకాతిరుమల/ (ఎం.నాగులపల్లి) ఫిబ్రవరి 6.(వార్తలు ప్రతినిధి)**మన వ్యవసాయాన్ని దెబ్బతీసి రైతాంగానికి తీవ్రమైన నష్టం కలిగించే అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని, మన వ్యవసాయాన్ని కాపాడాలని,రైతాంగాన్ని రక్షించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ద్వారకాతిరుమల మండలం ఎం.నాగులపల్లి లోని పాల కేంద్రం వద్ద పాడి రైతులు,మొక్కజొన్న రైతులు శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ట్రంప్, మోడీ దిష్టిబొమ్మ దహనం చేసి అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మన వ్యవసాయాన్ని నాశనం చేసే అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని వద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు మాట్లాడుతూ కేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికాకు లొంగిపోయి ఏకపక్షంగా అమెరికాతో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకున్నదని విమర్శించారు. ఈ అగ్రిమెంట్ అమలు అయితే అమెరికా నుండి మొక్కజొన్న, పత్తి, సోయాబీన్, పండ్లు,కూరగాయలు తదితర పంటలు, పాలు, పాల పదార్థాలు ఎలాంటి దిగుమతి సుంకాలు లేకుండా పెద్ద ఎత్తున మన దేశంలోకి దిగుమతి అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికాలో వ్యవసాయ రంగానికి అక్కడి ప్రభుత్వం 50% సబ్సిడీ ఇస్తుందని, మన మనదేశంలో మన వ్యవసాయ రంగానికి భారత ప్రభుత్వం 3% శాతం మాత్రమే సబ్సిడీ ఇస్తుందని చెప్పారు. మన దేశ వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులతో పోల్చితే అమెరికా వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు చాలా చౌక అని అన్నారు. చౌకగా ఉత్పత్తి అయిన అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు ఈ ఒప్పందంతో మనదేశంలోకి విచ్చలవిడిగా వస్తాయన్నారు. మన రైతాంగం పండించిన పంటలు అమ్ముకునే దారి లేక దివాలా తీస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. 65% జనాభా ఆధారపడి ఉన్న మన వ్యవసాయ రంగం చతికిలబడుతుందన్నారు. దేశంలోని 9 కోట్ల మంది పాడి రైతులు దివాలా తీస్తారన్నారు. మనదేశంలోకి వచ్చే వస్తువులపై ఎలాంటి పన్నులు ఉండవన్నారు. మన దేశం నుండి అమెరికాకు ఎగుమతి అయ్యే వస్తువుల పైన 18 శాతం పన్నులు అమెరికా విధిస్తుందని చెప్పారు. మన ఎగుమతులు నిలిచిపోతాయని, మనదేశంలోకి దిగుమతులు ఇబ్బడి ముబ్బడిగా వచ్చి మన వ్యవసాయం సర్వనాశనం అవుతుందని అందుకే ఈ ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతాంగాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి గుర్రం రాంబాబు, పాల రైతులు, మొక్కజొన్న రైతులు గారపాటి సత్యనారాయణ, మద్దిపాటి వెంకటేశ్వరరావు, భీమడోలు ధర్మరాజు, పోలుకొండ నాగరాజు, పదిలం కృష్ణారావు, వీరవల్లి పండు తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు పార్లమెంటులో 51 స్మశాన వాటికలకు నిధులు మంజూరు.. ఎంపీ పుట్టా మహేష్ కుమార్

.. అభివృద్ధి పనులకే ప్రాధాన్యం.
.. జిల్లాలో నేతలందరూ సమన్వయంతో పనిచేస్తున్నాం.
.. ఉంగుటూరు నియోజకవర్గంలో ఎంపీ సుడిగాలి పర్యటన.
.. 7 గ్రామాల్లో స్మశాన వాటికలకు శంకుస్థాపనలు.



**ఏలూరు, ఫిబ్రవరి 06. (వార్తలు ప్రతినిధి).**ఏలూరు పార్లమెంటు పరిధిలో అభివృద్ధే ధ్యేయంగా పనులు చేసుకుంటూ వెళుతున్నామని అన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఉంగుటూరు నియోజకవర్గంలో శుక్రవారం సుడిగాలి పర్యటన చేసి, స్మశాన వాటికలకు శంకుస్థాపనలు సహా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ ఈ సందర్భంగా కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు, నాయకులంతా సమన్వయంతో పనిచేస్తూ సహకరిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, కూటమి ఎంపీలు ఢిల్లీలో తరచుగా కేంద్ర మంత్రులను, ప్రధానిని కలిసి కేంద్ర నిధులు తీసుకువచ్చి, పెట్టుబడులు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తూ ఉంటే ప్రతిపక్ష పార్టీ ఏ విధంగా ప్రవర్తిస్తుందో ప్రజలు గమనించాలన్నారు.పర్యటనలో భాగంగా ఉంగుటూరు మండలం, ఏ గోకవరం, గొల్లగూడెం, వలదిరెడ్డిగూడెం, నీలాద్రిపురం, యర్రమిల్లి, వెల్లమిల్లి, చింతయగూడెం, అడవికొలను గ్రామాలలో ఒక్కొక్కటి 20 లక్షల వ్యయంతో నిర్మించే స్మశాన వాటికలకు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజుతో కలిసి ఎంపీ పుట్టా మహేష్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, స్థానిక నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించిన ఎంపీ, సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు.

# ఏపీఎండీసీ సంస్థలో ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

-సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఓబులు, కందారపు మురళి పిలుపు





**రైల్వేకోడూరు ఫిబ్రవరి 6 వార్తల ప్రతినిధి** ఏపీఎండీసీ సంస్థలో దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12న జరగనున్న సార్వత్రిక కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఓబులు గారు, కందారపు మురళి గారు కార్మికులకు పిలుపుని చ్చారు.తిరుపతి జిల్లా ఓబులవారిపల్లి మండలం మంగంపేట లోని ఏపీఎండీసీ బ్రాంచ్ లో సీఐటీయూ అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆర్. వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం స్వాతంత్య్ర పోరాట స్ఫూర్తితో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్లను ప్రవేశపెట్టడం ద్వారా కార్మికులు, ఉద్యోగుల హక్కులను హరిస్తోందని వారు ఆరోపించారు. ఈ లేబర్ కోడ్లు అమలులోకి వస్తే కనీస వేతనం, ఉద్యోగ భద్రత, యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ వంటి కీలక హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.కార్పొరేట్లకు అనుకూలంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధానాలు అమలు చేస్తున్నాయని, దీని వల్ల కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని తెలిపారు. కేరళలో వామపక్ష ప్రభుత్వం లేబర్ కోడ్ల అమలును నిరాకరిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అదే విధంగా లేబర్ కోడ్లను అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.ఏపీఎండీసీ సంస్థలో సంవత్సరాల తరబడి పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయకుండా వెట్టి చాకిరీ చేయించడం దారుణమని వారు విమర్శించారు. గతంలో ఇచ్చిన గిఫ్ట్ అమౌంట్ నిలిపివేయడం, ఉద్యోగంలో ఉండగా మరణించిన కార్మికులకు డెత్ ఇన్సూరెన్స్ రూ.10 లక్షలు, గ్రాట్యుటీ, కుటుంబ సభ్యులకు ఉద్యోగం, పెండింగ్ మెడికల్ బిల్లులు చెల్లించకపోవడం తీవ్రమైన అన్యాయమని పేర్కొన్నారు.ఈ సమస్యల పరిష్కారానికి ఏపీఎండీసీ కార్మికులు చేసే పోరాటాల్లో సీఐటీయూ రాష్ట్ర నాయకత్వం ప్రత్యక్షంగా పాల్గొని న్యాయం జరిగే వరకు ఉద్యమిస్తామని హామీ ఇచ్చారు. పెద్ద ఎత్తున కార్మికులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, పోరాట యూనియన్, వర్కర్స్ యూనియన్, ఎంప్లాయిస్ ఐ వర్కర్స్ యూనియన్, మంగంపేట మైనింగ్ వర్కర్స్ యూనియన్ ట్రావెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో కార్మికులు హాజరయ్యారు.

# విద్యాంజలి ద్వారా పాఠశాలల సమగ్రాభివృద్ధికి అవకాశం

**-మండల స్థాయి ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో అధికారులు వెల్లడి**

**చిట్వేల్, ఫిబ్రవరి 6 వార్తలు ప్రతినిధి :**సమాజంలోని దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో పాఠశాలల సమగ్రాభివృద్ధికి బాటలు వేయాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ప్రతిష్టాత్మకంగా 'విద్యాంజలి' కార్యక్రమాన్ని ప్రారంభించాయని మండల విద్యాశాఖ అధికారులు ఖాజా మొహిద్దీన్, ఈశ్వరయ్య తెలిపారు. మండల స్థాయి విద్యాంజలి ఒకరోజు శిక్షణ కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించగా, మండలంలోని ఉపాధ్యాయులు, దాతలు, సమాజసేవకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యాంజలి 2.0 కార్యక్రమం ద్వారా పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతులను దాతల సహకారంతో సమకూర్చేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం పూర్తిగా స్వచ్ఛంద సేవా భావనతో సాగుతుందని, ఎటువంటి ఆర్థిక లాభం ఆశించకుండా తమ చుట్టుపక్కల ఉన్న పాఠశాలలకు సేవ చేసే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు తమ పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతులను విద్యాంజలి



పోర్టల్‌లో నమోదు చేస్తే, దాతలు లేదా స్వచ్ఛంద సంస్థల ద్వారా వాటిని కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. సేవలో ముందున్న దాతలుమండలంలోని సీనియర్ ఉపాధ్యాయుడు కామటం వెంకటేశ్వర్లు అనేక మంది పేద విద్యార్థులకు తన వంతు సహాయం అందించారని, అలాగే వైఎస్ఆర్ ఎస్టీ కాలనీలో పాఠశాల ఏర్పాటు చేసి, ఐదు నెలల పాటు స్వచ్ఛందంగా గౌరవ వేతనం అందించి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. మానవతా స్వచ్ఛంద సంస్థ, చిట్వేల్ హెల్ప్‌లైన్ నిర్వాహకులు ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ... సంస్థ స్థాపన నాటి నుంచి విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణ, రక్తదాన శిబిరాలు, ఆపద సమయంలో ఆర్థిక సహాయం వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. వైఎస్ఆర్ గిరిజన కాలనీలో చదువుకు దూరంగా ఉన్న పేద విద్యార్థుల కోసం చిట్వేల్ హెల్ప్‌లైన్ సొసైటీ సభ్యుడు సురేష్ రూ. 5 లక్షల ఆర్థిక సహాయంతో, స్థానిక సీఆర్ఎంటీ చంద్రశేఖర్ కృషితో నూతన పాఠశాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు అవసరమైన వసతులు కల్పించడంతో పాటు, ఇప్పటివరకు మండలంలో వివిధ సేవా కార్యక్రమాలకు సుమారు రూ. 30 లక్షలకు పైగా ఖర్చు చేసినట్లు వెల్లడించారు. సేవాగుణం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు ముందుకు వస్తే మానవతా సంస్థ, చిట్వేల్ హెల్ప్‌లైన్ ఎల్లప్పుడూ సహాయంగా ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు మధ్యాహ్న భోజనం, స్నాక్స్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్ఎంటీలు చంద్రశేఖర్, రాజేష్, విజయలక్ష్మి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఇంతియాజ్, సాయి, నరసింహనాయుడు, రిటైర్డ్ టీచర్ శ్రీనివాసులు, ఆర్పీలు వీరాంజనేయులు, మున్నీర్ అహ్మద్ బాషా, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ వర్కింగ్ షాప్ శిక్షణ



**శ్రీకాళహస్తి,(వార్తలు) ఫిబ్రవరి 06:**విజయవాడ మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్రాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఐటీ శాఖ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు అధ్యక్షతన నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ వర్కింగ్ షాప్ శిక్షణ తరగతులకు హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ జి నరసింహ యాదవ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వన్నెకుల క్షత్రియ డైరెక్టర్ మిన్నల రవి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ విభాగ కార్యనిర్వహక కార్యదర్శి డాక్టర్ ఉమేష్ రావు శ్రీకాళహస్తి పట్టణ తెలుగుదేశం పార్టీ కార నిర్వాహ కార్యదర్శి వజ్రం కిషోర్ శ్రీకాళహస్తి తొట్టంబేడు మండల సింగల్ బెడ్ అధ్యక్షులు భాస్కర్ ముదిరాజు తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి మనీ మరియు రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అధ్యక్షులు కోట చంద్రశేఖర్ తెలుగుదేశం పార్టీ యువత నాయకులు చందు తదితరులు పాల్గొనడం జరిగినది.

# మాజీ మండల అధ్యక్షురాలు కందుల చెంగమ్మ కన్నుమూత

**-చెంగమ్మ పార్థివదేహానికి కస్తూరి విశ్వనాథ నాయుడు నివాళి**
**-తెలుగుదేశం పార్టీకి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయం: కస్తూరి**

**చిట్వేలి, ఫిబ్రవరి 06: వార్తల ప్రతినిధి :**చిట్వేలి మండల మాజీ అధ్యక్షురాలు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు శ్రీమతి కందుల చెంగమ్మ అకస్మాత్తుగా మృతి చెందడం పట్ల నియోజకవర్గ నేతలు సంతాపం వ్యక్తం చేశారు. గతంలో మండల పార్టీ అధ్యక్షులుగా సేవలందించిన దివంగత కందుల గుండయ్య సతీమణి అయిన ఆమె, పార్టీ బలోపేతం కోసం చేసిన కృషిని నాయకులు స్మరించుకున్నారు. శ్రీమతి చెంగమ్మ మరణవార్త తెలిసిన వెంటనే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు శు



క్రవారం ఆమె స్వగృహానికి చేరుకున్నారు. అక్కడ ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి కందుల కుటుంబం చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ



నివాళి కార్యక్రమలో కస్తూరి విశ్వనాథ నాయుడు గారితో పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాములపాటి రామచంద్రయ్య, తుంగా ఈశ్వరయ్య పాల్గొన్నారు. వీరితో పాటు రాజంపేట పార్లమెంట్ వాణిజ్య విభాగ కార్యదర్శి కస్తూరి శ్రీధర్, నియోజకవర్గ ఆర్టీఎస్ కోఆర్డినేటర్ తుంగా నవీన్ కుమార్, రైల్వే కోడూరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తేనెపల్లి చిన్న, కట్టా శ్రీను, కస్తూరి శివ మరియు పలువురు మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

# కూటమి ప్రభుత్వ అక్రమ కేసులకు భయపడం





**చంద్రగిరి: వార్తలు 6 :**చంద్రబాబు ప్రభుత్వ పాలనలో బాధితుల పైనే పోలీసులు అక్రమ కేసులను బనాయిస్తున్నారని వీటికి వైయస్ఆర్ సిపి నాయకులు భయపడరు అని చంద్రగిరి నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెంగల్ రెడ్డి అన్నారు. గత నెల 17 న వైయస్ఆర్ సిపి నేత బొమ్మగుంట రవిను అక్రమంగా పోలీసులు అరెస్టు చేశారు. దీని పై పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేయడంతో పోలీసులు హర్షిత్‌రెడ్డితో పాటు 21 మంది పై అక్రమ కేసులను బనాయించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం వైయస్ఆర్ సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెంగల్ రెడ్డి కి పోలీసులు 41 నోటీసులు జారీ చేసి,స్వంత పూచీకత్తుపై స్టేషన్ బెయిల్ మంజూరు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం నాయకుల మెప్పు కోసం వైయస్ఆర్ సీపీ నాయకుల పై కేసులు బనాయిస్తు ఇబ్బందులు గురి చేస్తున్నారని మండిపడ్డారు.. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గూడూరు రఫీ యెర్రావారిపాలెం మండలం విద్యార్థి నాయకులు శేష రెడ్డి,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఏలూరు జిల్లా యాన్యువల్ క్రైమ్ రివ్యూ మీటింగ్ 2026 ను ఏలూరు కలెక్టరేట్ గోదావరి హాల్ లో నిర్వహించిన ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్, పోలీస్ యంత్రాంగం

**ఏలూరు, ఫిబ్రవరి 06. (వార్తలు ప్రతినిధి)**యాన్యువల్ క్రైమ్ రివ్యూ మీటింగ్ కు ముఖ్యఅతిథిగా హాజరైన ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్ కుమార్ ఐపీఎస్ వారు ఇప్పటి వరకు ఏలూరు జిల్లా లో సాధించిన ప్రగతిని గురించి ఐజి కి వివరించిన ఏలూరు జిల్లా ఎస్పీ. ఈ సందర్భంగా ఏలూరు రేంజ్ ఐజి శ్రీ జివిజి అశోక్ కుమార్ ఐపీఎస్ వారు మాట్లాడుతూ అధికారులు గతంలో మాదిరిగా శాంతి భద్రతల పరిరక్షణ చేస్తుంటే సరిపోతుంది అనుకుంటున్నారేమో గానీ అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఎప్పటి కప్పుడు కింద స్థాయిలో ఏం జరుగు తుంది అనే విషయాల పై పై స్థాయి అధికారు లు గమనిస్తున్నారని సీసీటీఎన్ఎస్ ప్రాజెక్ట్ లో ప్రతి విషయాన్ని న్యూ క్రిమినల్ లను అమలు పరిచే విషయాలపై అధికారులు ప్రతిది గమనిస్తున్నారని ఎక్కడి నుండి అయినా డేటాను పరిశీలన చేసేటటు వంటి సౌలభ్యం కలిగి ఉన్నదని అధికారులు ఒక్కడ చేస్తే సరిపోతుంది అని అంటే సరిపోదని సిసిటిఎన్ఎస్ ప్రాజెక్టులో రకరకాల పారా మీటర్స్ పై అవగాహన కలిగి ఉండాలని అందరూ సీసీటీఎన్ఎస్ ప్రాజెక్ట్ లో అప్లోడ్ చేయాలని ఎన్ని ఓపెన్ చేస్తున్నారు ఎన్ని అప్లోడ్ చేస్తున్నారన్న విషయాలను పై అధికారులు ఎప్పటి కప్పుడు గమనిస్తున్నా రని ప్రతి ఒక్కరు సాంకేతిక పరిజ్ఞానాల్లో అందిపుచ్చుకొని ఉద్యోగ నిర్వహణ చేయాలని ఈ సందర్భంగా తెలియజేసినారు ఏలూరు జిల్లా కలెక్టర్ శ్రీమతి వెట్రీ సెల్వి కె ఐఏఎస్ పాల్గొని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏలూరులో జరిగిన జాతర మహోత్సవంలో లెక్కకు మించినటువంటి జనాభా జాతరకు వచ్చిన ఎటువంటి చిన్న సంఘటనలు జరగకుండా ఎవరికి




ఎటువంటి ఇబ్బందులు లేకుండా కష్టపడి పనిచేసిన పోలీస్ సిబ్బందిని అందరిని అభినందిస్తూ ఇంతటి మహత్కార్యాన్ని కార్యానికి ఎస్పీ పోలీస్ సిబ్బందిని వినియోగించి ఎటువంటి డిస్ప్యూటీ లేకుండా టెక్నాలజీ పరంగా వారు వినియోగించారని దానివలన జాతర మహోత్సవాలను ఏలూరు జిల్లాలో నిర్వహించడం ఎంతో అభినందించదగినటువంటి విషయం అని పోలీస్ డిపార్ట్మెంట్ చేసిన సేవలను కొనియాడినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కలెక్టర్ పోలీస్ డిపార్ట్మెంట్ కి ఎనలేని సహాయ సహకారాలను అందించడం వలన ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉద్యోగ నిర్వహణ చేస్తున్నారని జిల్లా కలెక్టర్ కారుణ్య నియామకాలకు అనుమతులు ఇవ్వడం కేసులలో ఉన్న బాధితులకు పరిహారం చెల్లించే విషయాలలో వారు చూపించినటువంటి చొరవ ఎంతో ఆనందదాయకమని అలాగే ఒక పెద్ద చెరువుకు గండిపడి 33 మంది ప్రవాహంలో చిక్కుకొనగా హెలికాప్టర్ మీద పెంచి వారు




వేరే రాష్ట్రమైనా సరే ముందుగా మేడం చొరవ చూపించి వారిని రక్షించిన విషయంలో తెలంగాణ గవర్నమెంట్ వారు కూడా అభినందించినారని కలెక్టర్ గారి యొక్క సహాయ సహకారాలతో ఇప్పటివరకు చేసిన సేవలు కంటే మెరుగైనటువంటి సేవలను అందించుట కొరకు పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉందని, జిల్లాలో 100% సీసీటీవీ లు అమర్చడం జరిగిందని వారి యొక్క చరవతో మరింత మెరుగైన సేవలను ప్రజలకు అందింప చేస్తామని జిల్లా ఎస్పీ తెలియజేసినారు ఈ కార్యక్రమానికి హాజరైన జంగారెడ్డి గూడెం ఏ ఎస్ పి సుస్మిత ఆర్ ఐపీఎస్ ట్రైనీ ఐపీఎస్ జయ శర్మ, ఎస్ బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ హబీబ్ భాషా, డిఎస్పీ శ్రీ డి శ్రావణ్ కుమార్ పోలవం డీఎస్పీ శ్రీ ఎం వెంకటేశ్వర రావు నూజివీడు డిఎస్పి శ్రీ కె వి వి ఎన్ వి ప్రసాద్, ఏ ఆర్ డీఎస్పీ చంద్ర శేఖర్, ఏ పి. పి లు, ఇన్స్పెక్టర్లు ఎస్సైలు పాల్గొన్నారు.

# జిల్లా పరిశ్రమల జాయింట్ డైరెక్టర్ ను కలిసిన ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పరిశ్రమల కార్పొరేషన్ డైరెక్టర్ చినబాబు (మురళీ మోహన్)



**తిరుపతి (వార్తలు)ఫిబ్రవరి -6** తిరుపతి జిల్లా కలెక్టరేట్ లో జిల్లా పరిశ్రమల జాయింట్ చంద్రశేఖర్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా బోర్డు డైరెక్టరు చినబాబు తిరుపతి జెడి కార్యాలయంలో సిబ్బంది కొరత, ఎంఎస్ఎంఈ కు సంబంధించిన వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలు, లబ్ధిదారులకు అందించవలసిన మద్దతు,నారావారిపల్లె లో ప్రింటింగ్ క్లస్టర్, నారాయణవనంలో పవర్లూమ్ క్లస్టర్లు ఏదశలో ఉంది వివరాలు తెలుసుకొని, ఆయా క్లస్టర్ల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయాలని చినబాబు జెడి ని కోరారు. అలాగే భవిష్యత్‌లో ప్రభుత్వ శాఖలు మరియు సంబంధిత సంస్థల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంపై విస్తృతంగా చర్చించబడింది. ముఖ్యంగా పీఎం విశ్వకర్మ పథకం ద్వారా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సృష్టి, గ్రామీణ, పట్టణ ఆర్థికాభివృద్ధికి ఇది కీలకంగా దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ,ఇంజనీరింగ్ కళాశాలలో విస్తృతంగా అవగాహన, ట్రైనింగ్ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్లు రామూర్తి,మురళి,తెలుగుదేశం పార్టీ నాయకులు గుండయ్య,వరప్రసాద్ పాల్గొన్నారు

# జగ్గయ్యపేట వైఎస్సార్సీపీ ఇంఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు రియాక్షన్---

**వార్తలు ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చేని రాంబాబు ఫిబ్రవరి 6**
ఇబ్రహీంపట్నంలో ఈ రోజున జగనన్న పర్యటన నిమిత్తం మా పార్టీకి చెందిన నాయకుడి మృతిపై ఎల్లోమీడియా అసత్యాలను ప్రచారం చేస్తోంది: జగ్గయ్య పేట అసెంబ్లీ వైయస్సార్‌సీపీ ఇన్‌ఛార్జి తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ని చూసేందుకు తన గ్రామస్తులతో కలిసి చిల్లకల్లు గ్రామానికి చెందిన దొంగల. రాంబాబు ఇబ్రహీంపట్నం వచ్చారు:మధ్యాహ్నం భోజనానికి వెళ్తుండగా రోడ్డుమీద. కుప్పకూలి పడిపోయాడు , ఆ సమయంలో రాంబాబు మేనల్లుడు కూడా అక్కడే ఉన్నాడు:వెంటనే సీపీఆర్ చేస్తూ గొల్లపూడి ప్రైవేటు ఆస్పత్రికి తరలించాం:మేం ఆస్పత్రికి చేర్చేనాటికే మరణించాడని డాక్టర్లు చెప్పారు:డి. రాంబాబు చాలా కాలంగా గుండెజబ్బుతో బాధపడుతున్నాడు: మా గ్రామ నాయకుడి మృతిని రాజకీయం చేయాలని చూస్తున్నారు:పోలీసు అధికారులు ఆస్పత్రికి వచ్చి ఇబ్బందిపెడుతున్నారు:రాంబాబు మృతిని జగన్ పర్యటనకు లింకు పెట్టే ప్రయత్నంచేస్తున్నారు:ఏదోరకంగా జగన్‌గారిమీద బురదజల్లాలన్నది ప్రయత్నం:డి.రాంబాబు అనారోగ్యానికి గురైన సమయానికి జగన్‌గారు ఇంకా వెస్ట్‌బైపాస్ ప్రారంభంలోనే ఉన్నారు:అప్పటికి ప్రజలు ఇంకా ఇబ్రహీం పట్నం చేరుకోలేదు:కాని, తొక్కిసలాటలో డి.రాంబాబు మరణించినట్టుగా ఎల్లోమీడియా తప్పుడు ప్రచారం చేస్తోంది:దీన్ని ప్రజలచేత నమ్మించేందుకు పోలీసులు కూడా తమవంతు పాత్ర పోషిస్తున్నారు:ప్రైవేట్ హాస్పిటల్లో ఉండగానే ఇబ్రహీంపట్నం





భవానిపురం సిఐ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని ఒత్తిడికి గురి చేస్తున్నారు:రాజకీయాలు దారుణంగా దిగజారిపోతున్నారు.. తన్నీరు నాగేశ్వరరావు. అన్నారు

# ఘనంగా పదవతరగతి వీడ్కోలు సభ

**తిరుపతి (వార్తలు)ఫిబ్రవరి -6** రామచంద్రాపురంమండలంలోని కమ్మ కండ్రిగ గ్రామం చేకూరి నాగమ నాయుడు ఎర్రమ్మల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ లో శుక్రవారం ఘనంగా 10వ తరగతి విద్యార్థులు ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినుల వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కె. సునీత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చక్కగా చదువుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. గ్రామ సర్పంచ్ కాకర్ల వేణుగోపాల్ నాయుడు మాట్లాడుతూ పేదరికం పోవాలంటే విద్య ఏకైక మార్గమని విద్య ఆవశ్యకతను పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు తరగతి వారీగా హాజరులో ప్రథమ స్థానములో నిలబడిన విద్యార్థులకు, పరీక్షలలో మంచి మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ వైస్ చైర్మన్ అబూబిన్, దాతలు కాకర్ల దేవరాజుల నాయుడు,హనుమంతు నాయుడు, ఎస్ ఎల్ టి ఏ జిల్లా అధ్యక్షులు దొడ్డ ఉమామహేశ్వర్ ఐ.వెంకటరామయ్య, బ్రహ్మం, కృష్ణార్జున రెడ్డి, దిలీప్ కుమార్, కోటేశ్వర బాబు, శ్రీరాములు విశ్వనాథం, శాంతి, హిమబిందు, భార్గవి, లీలారాణి, మునిరాజ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# ఘనంగా టెన్త్ క్లాస్ విద్యార్థుల వీడ్కోలు వేడుకలు...




**రేణిగుంట ( వార్తలు)ఫిబ్రవరి 6:**రేణిగుంట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో శుక్రవారం ప్రధాన ఉపాధ్యాయులు శంకరి ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విద్యార్థులు గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పాఠశాలలో నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ వీడ్కోలు సమావేశానికి పూర్వ విద్యార్థులు అడ్వకేట్ మోహన్, జబ్బార్ వారు రావడం ఆనందంగా ఉందని అన్నారు. విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా పరీక్షలు బాగా రాసి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. జూలియన్ రాజు మాట్లాడుతూ ముందుగా 10 వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ వీడ్కోలు సమావేశాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. ఎన్నో ఆశయాల పెట్టుకొని చదువుతున్న విద్యార్థులు కు పదో తరగతి పరీక్షలు మొదటి అడుగు వంటిదని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి పరీక్షలు బాగా రాసి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ మెంబర్ ప్రశాంతి, రిటైర్డ్ ఉపాధ్యాయులు జనార్ధనం, సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పుల్లంపేటలో ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్న వైసిపి వారిపై చర్యలు తీసుకోవాలి



**రైల్వే కోడూరు, వార్తలు ఫిబ్రవరి 6** రైల్వే కోడూరు మండలం రాఘవ రాజాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పుల్లంపేటలో ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్న వైసిపి వారిపై చర్యలు తీసుకోవాలి పుల్లంపేట టిడిపి నాయకులు అన్నారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చంద్రశేఖర్ నాయుడు, పోలీ జగదీశ్వర్ రెడ్డిలు మాట్లాడుతూ పుల్లంపేట మండలంలో వైసీపీ నాయకులు సుమారు 400 ఎకరాలు ప్రభుత్వ భూమి ఆక్రమించుకున్న ముద్ద వెంకటసుబ్బారెడ్డి అలియాస్ బాబుల్ రెడ్డి అతని అనుచరులు పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఎవరి చూపు పడితే చెరువులు పంటకాలువలు అడవులు ప్రభుత్వ భూములు సృశాన వాటికలు ఎస్సీ ఎస్టీ భూములతో పాటు పంచభూతాలు సైతం భయపడతాయో అతనే బాబుల్ రెడ్డి అని అన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి భూములు ఆక్రమించారని బాబుల్ రెడ్డి ఆరోపించడం ఎంతవరకు సమంజసమన్నారు . పుల్లంపేట మండలంలో జరుగుతున్న భూ ఆక్రమణలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించుకున్నారని వారు ఆరోపించారు. ఆక్రమణలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాబుల్ రెడ్డి ఆక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని, దీని వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ ముద్ద సుభాష్ రెడ్డి, చందు ఈశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందు ఈశ్వర్, జాగ్గారిపల్లి సర్పంచ్ శంకర్ రెడ్డి, రాజారెడ్డి దళవాయిపల్లి గ్రామం, చీమ శెట్టి నారాయణ, పోలూరు కృష్ణమ నాయుడు, వెంకటసుబ్బయ్య యాదవ్, ఏం మల్లికార్జున, మాజీ మార్కెట్ చైర్మన్ పోలూరు కృష్ణమనాయుడు తదితరులు పాల్గొన్నారు

# నూజివీడు పట్టణంలో రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారథి క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కులు అందజేత.




**ఏ రోజులు స్టాఫ్ రిపోర్టర్ వార్తలు ప్రతినిధి6:** నూజివీడు పట్టణంలోని రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కొలుసు పార్థసారథి గారి క్యాంపు కార్యాలయం లో ఈరోజు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుండి మంజూరు కాబడిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజక వర్గానికి చెందిన వివిధ గ్రామాల 36 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.23,22,943/- (ఇరవై మూడు లక్షల ఇరవై రెండు వేల తొమ్మిది వందల నలభై మూడు రూపాయలు) విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కొలుసు పార్థసారథి గారు స్వయంగా అందజేశారుఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ కట్టుబడి ఉందని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం వారికి ఎంతో ఊరటనిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం సకాలంలో అందేలా ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.నూజివీడు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి తమ క్యాంపు కార్యాలయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ప్రజల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని మంత్రివర్యులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మంత్రివర్యులకు మరియు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# బోర్ డ్రిల్ చేస్తుండగా చూడటానికి వెళ్లిన వ్యక్తి దుర్మరణం




**బ్రహ్మసముద్రం మండలం వార్తలు ప్రతినిధి ఫిబ్రవరి6** బ్రహ్మ సముద్రం మండలం లోని బైరసముద్రం గ్రామంలో పెను విషాదం నెలకొంది రాత్రి 12 గంటల సమయంలో ఒక రైతు తన పొలంలోనే బోరు డ్రిల్లింగ్ చేయిస్తుండగా అక్కడే నిలబడి చూస్తున్నటువంటి అంజప్ప అనే రైతు బోర్ డ్రిల్ ఆపరేటర్లు పైపు మారుస్తున్న సమయంలో అంజప్ప అనే రైతు బోరు పాయింట్ దగ్గరకు వెళ్లి చూస్తుండగా డ్రిల్లింగ్ కు మారుస్తున్న పైపు అంజప్ప అనే రైతు మీద పడడంతో అంజప్ప అక్కడికక్కడే మృతి మృతి చెందడం జరిగింది దీనికి సంబంధించిన సమాచారాన్ని సేకరించి బ్రహ్మసముద్రం మండలం పరిధిలో ఉన్నటువంటి పోలీసు అధికారి వారు విచారణ చేపట్టడం జరిగింది

# తిరుపతి రూరల్ ఎంపీపీగా విడుదల మాదవరెడ్డి

**-- ఎంపీడీఓ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరణ**
**-- మర్యాదపూర్వకంగా కలసి సత్కరించిన సిబ్బంది**
**-- శుభాకాంక్షలు తెలిపిన కుటుంబీకులు, బంధువులు**



**తిరుపతి (వార్తలు)ఫిబ్రవరి -6**తిరుపతి రూరల్ మండలపరిషత్ అధ్యక్షులుగా విడుదల మాదవరెడ్డి శుక్రవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటి వరకు ఎంపీపీగా వున్న మూలం చంద్రమోహన్‌రెడ్డి, మొదటి వైస్ ఎంపీపీ యశోదమ్మలు ఆరు నెలల పాటు సెలవులోకి వెళ్లడంతో రెండవ వైస్ ఎంపీపీగా వున్న విడుదల మాదవరెడ్డి ఎంపీపీ స్థానంను అలంకరించారు. జిల్లా కలెక్టర్ సూచన మేరకు జడ్పీ సీఈఓ రవికుమార్‌నాయుడు ఆదేశాలు జారీ చేయగా విడుదల మాదవరెడ్డి మండల పరిషత్ అధ్యక్ష స్థానాన్ని చేపట్టారు. తిరుపతి రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఎంపీపీ చాంబర్‌లో ప్రత్యేక పూజలు చేసిన తరువాత ముందుగా నిర్ణయించిన శుభ గడియల్లో ఆయన ఎంపీపీ కుర్చీలో కూర్చుని పదవీ బాధ్యతలను స్వీకరిస్తూ సంతకం పెట్టారు.

త్వరలో ఆత్మీయ సమావేశం

ఇప్పటి వరకు తిరుపతి రూరల్ మండల పరిషత్‌కు వైస్ ఎంపీపీ --2గా సేవలు అందించిన విడుదల మాదవరెడ్డి ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించే క్రమంలో తన నిరాడంబరతను చాటుకున్నారు. తన కుటుంబీకులు, బంధువుల సమక్షంలో పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆయనకు ఎంపీడీఓ కార్యాలయ పరిపాలనాధికారి రంగనాథంతో పాటు కార్యాలయ సిబ్బంది, పలువురు మిత్రులు నూతన ఎంపీపీ మాదవరెడ్డికి పుష్పగుచ్చాలు, శాలువలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంపీపీ విడుదల మాదవరెడ్డి మీడియాతో మాట్లాడుతూ తమ నాయకుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తాను పదవీ బాధ్యతలు స్వీకరించే సమయానికి అందుబాటులో లేనందున ఆయన వచ్చాక ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు అందరితో కలసి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

# ఫిబ్రవరి 12 దేశ వ్యాప్త జాతీయ సమ్మె జయప్రదం చేయండి - సిఐటియు



**వార్తలు ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చేని రాంబాబు ఫిబ్రవరి 6** వత్సవాయి మండల కేంద్రంలో సమ్మె పోస్టర్ ఆవిష్కరిస్తూ ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బి.రామ మాట్లాడుతూ నవంబర్లో లేబర్ కోడ్స్ దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి. 29 కార్మిక చట్టాలు రద్దయ్యాని. కేరళ రాష్ట్రం ఒక్కటే లేబర్ కోడ్స్ అమలుకు నిరాకరించింది. బీహార్ ఎన్నికల్లో నెగ్గిన వారానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ అమల్లోకి తెచ్చింది. విద్యుత్ సవరణ బిల్లును. విత్తనాల సవరణ బిల్లును బడ్జెట్ సమావేశాల్లో ఆమోదించడానికి కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలి. లేబర్ కోడ్స్ కి వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెకు జరుగుతుందని కార్మికవర్గమంతా సమ్మెలో పాల్గొని ఆ రోజు పట్టణ, మండల. । పారిశ్రామిక కేంద్రాల్లో జరిగే ప్రదర్శనలు జయప్రదం చేయాలని తెలియజేశారు కార్పొరేట్ల ఒత్తిడితోనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్స్ అమల్లోకి తెచ్చింది. కార్మిక వర్గాన్ని మరింతగా దోచుకోవడానికి ఇప్పుడున్న కార్మిక చట్టాలు అడ్డుగా ఉన్నాయనేది. వారి భావన. ఇప్పుడున్న హక్కులను కూడా తొలగించడమే లేబర్ కోడ్స్ సారాంశమని కేంద్ర బిజెపి ప్రభుత్వం కోట్లది రూపాయల ప్రజల డబ్బులతో లేబర్ కోడ్లు గొప్పవని ప్రచారానికి (యాడ్స్) ఖర్చు పెడుతున్నది. లేబర్ కోడ్స్ ఒకటైనా కార్మికులకు ఉపయోగపడే అంశం లేదు అని సవాల్ చేస్తున్నాం. ప్రభుత్వ ప్రకటనలు 'అ' నుంచి 'క్ష' వరకూ అన్ని అబద్ధాలే.ఇప్పటివరకూ వేతనాలు పెంచుకునే వ్యవస్థ త్రైపాక్షిక విధానం లేబర్ కోడ్లతో రద్దయ్యింది. ఒకే దేశం-ఒకే వేతనం పేరుతో జాతీయ కనీస వేతనం రోజుకు రూ. 178/- ప్రకారం వేతనాలు । పెరగకపోగా తగ్గిపోతాయి. దేశంలోనే అతి తక్కువ వేతనం ఉన్న రాష్ట్రాన్ని కొలబద్దగా తీసుకున్నారు.రోజు పని గంటలను 8 నుంచి 12కు మార్చారు. భవిష్యత్లో ఓవర్ టైమ్ము అదనపు జీతం ఇవ్వకుండా ఎగ్గొడతారు.ఇప్పటివరకూ ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రేషన్ చేయాలంటే కనీసం 7గురు కార్మికులుంటే చాలు. । లేబర్‌కోడ్స్ ప్రకారం కనీసం 100 మంది లేదా ఆ సంస్థ / రంగంలో పనిచేసే కార్మికుల్లో 10% మంది తగ్గకుండా ఉండాలని మార్చారు. పరిశ్రమలను లేఆఫ్, లాకౌట్ చేయాలన్నా, మూసివేయాలన్నా ఆ సంస్థలో 100 మంది కార్మికులు ఉంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. కానీ లేబర్ కోడ్ల ప్రకారం 300 మందిలోపు కార్మికులున్న ఏ పరిశ్రమనైనా అనుమతి లేకుండానే మూసివేయవచ్చు. అంటే 85%పరిశ్రమల్లో యజమానులు ఇష్టారాజ్యంగా మూసేయ డానికి ప్రభుత్వం పరోక్ష అనుమతి ఇచ్చినట్టే.ఇప్పటి వరకూ ఈఎస్ఐ పథకం వర్తించాలంటే ఒక యజమాని క్రింద 10 మంది కార్మికులు పనిచేస్తే సరిపోతుంది. దానిని 20 మందికి పెంచుతూ లేబర్ కోడ్స్ మార్చారని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో ముఠా వర్కర్ యూనియన్ నాయకులు నాయకులు వై.వెంకటేశ్వర్లు ఆర్.రాజు, వై స్వామి, గురవయ్య, స్వామి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

# దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి - ఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు

**దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులందరు పాల్గొనండి - సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజి**



**వార్తలు ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చేని రాంబాబు ఫిబ్రవరి 6** జగ్గయ్యపేట పట్టణంలోని ఈరోజు న సిపిఐ పార్టీ,ఎఐటియుసి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసే విధానాన్ని వ్యతిరేకిస్తూ ది:12/02/2026 వ తేదీన జరుగు దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ పిల్లలమర్రి భవన్ లో వాల్ పోస్టర్ ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిపిఐ పార్టీ,ఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శులు అంబోజి శివాజి,పోతుపాక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో బిజెపి పార్టీ,రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వాలు కార్మికులను బానిసలుగా చేసే 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.విశాఖ ఉక్కుతో సహా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి.కనీస వేతనం రూ. 30 వేలు చెల్లించాలి.అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్నభోజన పథకం, వీఓఏ, ఆర్పీ తదితర స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.ముఠా, ఆటో, బిల్డింగ్, తోపుడుబళ్ళు, గిగ్ వర్కర్స్ మొదలు అసంఘటిత రంగ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ కూడిన సమగ్ర చట్టం చేయాలి.విద్యుత్ సవరణ, విత్తనాల సవరణ బిల్లులను రద్దు చేయాలి.రైతు పంటలకు గిట్టుబాటు ధర, కౌలు రైతులకు గుర్తింపుకార్డులు, రుణాలివ్వాలి. ఉపాధిహామీ పథకంలో మార్పులను రద్దు చేయాలి. పట్టణ ప్రాంతాల్లోనూ అమలు చేయాలి. 200 రోజులు పని కల్పించాలి .సీపీఎస్ రద్దు -పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. ఈపీఎఫ్ కనీస పెన్షన్ రూ. 9 వేలు ఇవ్వాలి.కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్,టైమ్ స్కేల్ తదితర ఉద్యోగుల్ని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్లతో దేశ వ్యాప్త సమ్మె జరుగుతుందన్నారు.ఈ దేశ వ్యాప్త సమ్మెలో ఏఐటియుసి సంఘం తో పాటు 13 సంఘాలు మద్దతుతో సమ్మె జరుగుతుందన్నారు. ఈ సమ్మెలో ప్రభుత్వ,ప్రైవేటు రంగం ఇండస్ట్రీయల్, సంఘటిత, అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులం దరు పాల్గొన్ని, సమ్మెను విజయ వంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐవైయఫ్ జిల్లా అధ్యక్షులు కరిసే మధు,సిపిఐ మండల కార్యదర్శి మేతికల శ్రీనివాసరావు,మండల జాయింట్ సెక్రటరీ షేక్ కరిం,సీనియర్ నాయకులు బొగ్గం నాగులు,సంఘాల చలపతిరావు,షేక్ మీరా, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ చిట్యాల మల్లయ్య, కార్పెంటర్ వర్క్ బాబాల శ్రీనివాసరావు, మున్సిపల్ వర్కర్స్ బి మస్తాన్,కె విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చింతలపూడి మన మహేష్ -మన ఏలూరు మడకశిర శాసనసభ్యులు టిడిపి బోర్డ్ నెంబర్ ఎమ్మెస్ రాజుతను మర్యాదపూర్వకంగా కలిసిన ఏలూరు జిల్లా కోటమిన్ నాయకులు




**ఏనుగుల సాఫ్ట్ రిపోర్టర్ వార్తలు ప్రతినిధి:** పార్లమెంట్ మడకశిర శాసనసభ్యులు, జిల్లా అధ్యక్షులు, టీటీడీ బోర్డ్ మెంబర్ ఎమ్మెస్ రాజు వర్క్ షాప్ లో మర్యాదపూర్వకంగా కలిసిన గారితో వర్క్ షాప్ఈరోజు ఏలూరు జిల్లా నూతన రధసారధి ఉ ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ బడేటి రాధాకృష్ణయ్య (చంటి), జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గవరపు ముత్తారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు,రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ,జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రివర్యులు శ్రీ లోకేష్ బాబు ఆదేశాల మేరకు మంగళగిరి తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలోలిపోలవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం 06 శుక్రవారం టి.నర్సాపురం మండలం తెడ్లం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "మీ భూమి -- మీ హక్కు" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా హాజరై, ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన పట్టాదార్ పాస్ పుస్తకాలను అర్హులైన రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ,రైతుల భూమి హక్కులను చట్టబద్ధంగా పరిరక్షించడమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని తెలిపారు. గతంలో భూ రికార్డుల్లో ఉన్న లోపాలు, అస్పష్టతల కారణంగా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వాటికి శాశ్వత పరిష్కారంగా "మీ భూమి -- మీ హక్కు" కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారుఈ కార్యక్రమం ద్వారా భూముల కొలతలు, సరిహద్దులు, యాజమాన్య హక్కులు పూర్తిగా పరిశీలించి, పారదర్శకంగా పట్టాదార్ పాస్ పుస్తకాలు అందజేస్తున్నామని చెప్పారు. దీని వల్ల రైతులకు బ్యాంకు రుణాలు పొందడం సులభమవుతుందని, అలాగే ప్రభుత్వ వ్యవసాయ పథకాల లబ్ధి నేరుగా అందుతుందని స్పష్టం చేశారు.రైతులు తమ భూముల విషయంలో ఎలాంటి అనుమానాలు లేకుండా ధైర్యంగా వ్యవసాయం చేసుకునే పరిస్థితి కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పోలవరం నియోజకవర్గంలో రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, భవిష్యత్తులో కూడా రెవెన్యూ శాఖ ద్వారా మరిన్ని సంస్కరణలు అమలు చేయనున్నట్లు తెలిపారు.అలాగే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు రైతుల ఆర్థిక స్థితి బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి అర్హుడైన రైతుకూ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో రెవెన్యూ శాఖ అధికారులు, జనసేన మండల అధ్యక్షులు అడపా నాగరాజు, టీడీపీ మండల అధ్యక్షులు నాయుడు రామకృష్ణ గౌడ్, కూటమి నాయకులు శీలం వెంకటేశ్వరరావు, పిన్నమనేని మధు, జయవరపు శ్రీరామ్ మూర్తి, వీర రెడ్డి, బండి శ్రీను, దిండినాల బ్రహ్మం, ఎమ్.ఆర్.డి ప్రసాద్,బొంతు సత్యనారాయణ, కొండపల్లి రవి, రావిప్రోలు నవీన్ పాల్గొన్నారు. ఏలూరు పార్లమెంట్ బలోపేతానికి కృషి చేసే విధంగా తెలుగుదేశం పార్టీ వర్క్ షాప్ లో పాల్గొనడం జరిగింది.

# పుంగనూరులో విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు కు ఘన సన్మానం

**తిరుపతి (వార్తలు):**అన్నమయ్య జిల్లా ,పుంగునూరు పట్టణం లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నిక కాబడిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీల రాష్ట్ర అధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు విచ్చేయడంతో ఘన స్వాగతం పలికారు . అనంతరం పాలకుంట శ్రీనివాసులు పుంగనూరు మండల ఎస్సీ ఎస్టీ మానిటరి విజిలెన్స్ కమిటీ సభ్యులు ప్రజాసంఘాల నాయకులు దళిత సంఘ నాయకులతో కలసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత పుంగనూరు తహసిల్దార్ గారి కార్యాలయంలో మండల తహసిల్దార్ మరియు ఎంపీడీవో, ప్రభుత్వ అధికారులతో భేటీ అయి ఎస్సీ, ఎస్టీ ప్రజల నుంచి వారి సమస్యలను వినతి పత్రాలు స్వీకరించి సంబంధిత అధికారులకు ఎస్సీ ,ఎస్టీ సమస్యల పట్ల ప్రత్యేక చొరచూపి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసు మేరకు ప్రతినెల మండల స్థాయి అధికారులతో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అదేవిధంగా ప్రతి నెల చివరివారంలో ఎస్సి, ఎస్టీ



గ్రామాల్లో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించి అట్రాసిటీ నివారణ కొరకు అధికారులు పనిచేయాలని కోరారు. అదేవిధంగా మండలంలో స్మశాన వాటికలు కు దారి సౌకర్యం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని కావున మండల తహసిల్దార్ గారు ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యకు పరిష్కార మార్గం చూపాలని కోరారు తహసిల్దార్ని కోరారు. మరియు ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ కమిటీ సమావేశాలకు మరియు పౌర హక్కుల దినోత్సవం సివిల్ రైట్స్ డే సమావేశాలకు మండలంలోని అన్ని శాఖల అధికారులు హాజరైనందుకు తహసిల్దార్ చొరవ



తీసుకోవాలని , సమావేశాలకు రాని అధికారులకు మెమో జారీ చేయాలని తహసిల్దార్ కి ఆదేశించారు అటువంటి అధికారుల పైన కలెక్టర్ కూడా ఫిర్యాదు చేస్తామని వీరు తెలిపారు . ప్రజా సంఘ నాయకులు మండలంలో పరిష్కారం గాని సమస్యలను తను దృష్టికి తెస్తే జిల్లాస్థాయి అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు దళిత సంఘ నాయకులు మరియు ఎస్సీ ఎస్టీ మానిటరీ అండ్ విజిలెన్స్ కమిటీ పుంగనూరు సభ్యులు పాల్గొన్నారు

# మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో.. రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అధ్యక్షతన టిడిపి వర్క్‌షాప్..

### రాజంపేట పార్లమెంటు టిడిపి కోశాధికారి గజ్జల సీతప్ప.

**రామసముద్రం,ఫిబ్రవరి6, (వార్తలు ప్రతినిధి)**అన్నమయ్య జిల్లా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం రాష్ట్రంలోని బలహీన వార్డులు,బూత్‌లకు సంబంధించి వర్క్‌షాప్ నిర్వహించారు.చెంబకూరు గ్రామ పంచాయతీ రాజంపేట పార్లమెంటు టీడీపీ కోశాధికారి గజ్జల సీతప్ప,



సీనియర్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే ఈ వర్క్‌షాప్ లక్ష్యమన్నారు.మంత్రి నారా లోకేష్ బాబు అమూల్యమైన సలహాలు అందించారన్నారు.వర్క్‌షాప్ ద్వారా నేర్చుకున్న అనుభవాలతో పార్టీ పటిష్టతకు అందరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు.ముఖ్యంగా రాజంపేట పార్లమెంటు పరిధిలో తెలుగుదేశం పార్టీ బలోపేతం పైన చర్చించడం జరిగిందన్నారు. 2024 ఎన్నికల ప్రభంజనంలో ఈ పార్లమెంటు పరిధిలోని ఎంపీ, మూడు ఎమ్మెల్యే స్థానాల్లో తెలుగుదేశం పార్టీ ఓడిపోవడం బాధ వేసిందన్నారు. రాబోయే ఎన్నికల్లో అన్ని స్థానాలను తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలుపొందేలా కృషి చేయాలని మంత్రి నారా లోకేష్ సూచించారు.

# నాగవరంలో పోలీసుల 'ప్రజా చైతన్య' సదస్సు: సైబర్ నేరాలపై అవగాహన

### -హెల్మెట్ ధరించడం ప్రాణరక్ష.. చైన్ స్నాచింగ్‌పై అప్రమత్తంగా ఉండాలి
### -గ్రామ సందర్శనలో భాగంగా ప్రజలకు దిశానిర్దేశం చేసిన చిట్వేల్ పోలీసులు

**చిట్వేల్, ఫిబ్రవరి 06: ఎల్లో సింగం ప్రతినిధి** చిట్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగవరం గ్రామంలో శుక్రవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో గ్రామ సందర్శన మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు గ్రామస్థులతో సమావేశమై ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న నేరాలు, వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై క్షుణ్ణంగా వివరించారు.నేటి కాలంలో ఫోన్ కాల్స్, మెసేజ్ ల ద్వారా జరుగుతున్న సైబర్ మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. తెలియని వ్యక్తులకు ఓటీపీ లు చెప్పకూడదని, లాటరీల పేరుతో వచ్చే



ఆశాపాత లింకులను క్లిక్ చేయవద్దని హెచ్చరించారు. సైబర్ నేరానికి గురైతే వెంటనే '1930' నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.రహదారి భద్రతపై మాట్లాడుతూ.. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అది ప్రమాద సమయాల్లో ప్రాణరక్షగా నిలుస్తుందని తెలిపారు. అలాగే,



మహిళలు ఒంటరిగా వెళ్లేటప్పుడు చైన్ స్నాచింగ్ (గొలుసు దొంగతనాలు) పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలీసుల చొరవ పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయండి


**కమిషనర్ ఎన్.మౌర్య.తిరుపతి (వార్తలు)**తిరుపతి నగరంలోని ఆయా వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై శుక్రవారం ఇంజినీరింగ్ అధికారులతో కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జరుగుతున్న పనులు, చేయాల్సిన పనుల పురోగతిపై అధికారులు కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో తాను పర్యటించిన సమయంలో ప్రజల నుండి చెప్పిన సమస్యలు, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన వినతుల మేరకు ప్రాధాన్యత గల పనులకు వర్క్ ఆర్డర్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆయా వార్డుల్లో ప్రజలకు అవసరమైన సి. సి. రోడ్లు, డ్రైనేజి కాలువల నిర్మాణం, కాలువల మరమ్మత్తులకు, ప్రజా ఉపయోగకరమైన పనులకు ప్రాధాన్యత ఇస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఎదో ఇచ్చారు, చేద్దాం అని కాకుండా



అధికారులు తమ సిబ్బందితో సమన్వయం చేసుకుని పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేసేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే చేయాల్సిన పనులకు కూడా ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, డి.ఈ. లు మహేష్, రాజు, మధు, వెంకట ప్రసాద్, లలిత, శిల్ప, రమణ, టెక్నికల్ ఆఫీసర్ రజని పాల్గొన్నారు.

# శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయ పునరుద్ధరణ

**రామసముద్రం,ఫిబ్రవరి 6, (వార్తలు ప్రతినిధి)**రామసముద్రం మండలం కురిజల గ్రామంలోని అతి పురాతన శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయ పునరుద్ధరణ కోసం శుక్రవారం గ్రామస్తులు పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు.వందల ఏళ్లనాటి ఈ ఆలయం శిధిలావస్థకు చేరుకోగా ఆలయాన్ని పడగొట్టి పునర్నిర్మాణం చేయాలని గత కొన్ని నెలలముందు గ్రామస్తులు భావించారు. .అయితే ఇదే గ్రామానికి చెందిన కొందరు ఆలయ పునర్నిర్మానాన్ని వ్యతిరేకించారు.అయితే దేవదాయ శాఖ అధికారులు ఆలయ పునర్నిర్మాణానికి అనుమతి ఇవ్వడంతో ఆలయాన్ని పడగొట్టి పనులు ప్రారంభించారు.గ్రామస్తులు అందరూ తమ సొంత నిధులు వెచ్చించి ఆలయ పునర్నిర్మాణానికి పూనుకున్నారు.ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర బటర్ పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కురిజల గ్రామపెద్దలు ప్రజలు పాల్గొన్నారు.




# ప్రోటీన్లు కావాలంటే నాన్ వెజ్ తినాల్సిన పనిలేదు.. వీటిని కూడా తినవచ్చు..!



మన శరీరానికి ప్రోటీన్ చాలా అవసరం. కండరాల నిర్మాణంలో, జుట్టు ఆరోగ్యానికి, కణాల మరమ్మత్తుకు, రోగనిరోధక శక్తికి మద్దతు ఇవ్వడంలో, హార్మోన్ల తయారీకి ఇలా అనేక రకాలుగా ప్రోటీన్ మనకు అవసరమవుతుంది. చికెన్ బ్రెస్ట్, గుడ్లు, చేపలు వంటి ఆహారాల్లో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. అయితే శాకాహారులకు మాత్రం ప్రోటీన్ ను తీసుకోవడం ఎల్లప్పుడూ ఒక సవాలే అని చెప్పవచ్చు. కానీ శాకాహారులు కూడా ప్రోటీన్ ను తీసుకునే విషయంలో రాజీ పడాల్సిన అవసరం లేదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ప్రోటీన్ కలిగిన మొక్క ఆధారిత ఆహారాలు మన శరీరానికి రెట్టింపు ప్రయోజనాలను అందిస్తాయని వైద్యులు తెలియజేస్తున్నారు. మొక్క ఆధారిత ప్రోటీన్ వనరులను తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. పేగుల ఆరోగ్యంతో పాటు గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.పచ్చి బఠానీలను తింటే..శరీరానికి ప్రోటీన్ ను అందించే సరైన వనరులను ఎంచుకోవడం ద్వారం ప్రోటీన్ అవసరాలను తీర్చుకోవడంతో పాటు మైక్రోబయోమ్ ను కూడా పోషించవచ్చు. మొక్క ఆధారిత ఆహారాలను తీసుకోవడం వల్ల శరీరానికి కావల్సిన పోషకాలను కూడా అందించవచ్చు. అంతేకాకుండా ఇవి ఫైటోన్యూట్రియెంట్లు, యాంటీ ఆక్సిడెంట్లను కూడా కలిగి ఉంటాయి. కనుక వీటిని తీసుకోవడం వల్ల మొత్తం శరీర ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. మన శరీరానికి ప్రోటీన్ ను అందించే కొన్ని మొక్క ఆధారిత ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. శాకాహారులు పచ్చిబఠాణీలను తీసుకోవడం వల్ల శరీరానికి కావల్సిన ప్రోటీన్ ను పొందవచ్చు. అరకప్పు పచ్చిబఠాణీని తీసుకోవడం వల్ల 5 గ్రాముల ప్రోటీన్ ను పొందవచ్చు. అలాగే వీటిలో విటమిన్ కె, ఫైబర్, జింక్ వంటి పోషకాలు కూడా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల జీర్ణక్రియకు కూడా ఎంతో మేలు కలుగుతుంది. కూరలు, ఫ్రైడ్ రైస్ వంటి వాటిల్లో పచ్చిబఠాణీని చేర్చడం వల్ల రుచితో పాటు ఆరోగ్యాన్ని కూడా పొందవచ్చు.సోయాబీన్స్ కూడా.. అలాగే సోయాబీన్స్ లో కూడా ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. అరకప్పు సోయాబీన్స్ గింజల్లో 9 గ్రాముల ప్రోటీన్, 4 గ్రాముల ఫైబర్ ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల పొట్ట ఆరోగ్యం మెరుగుపడుతుంది. సోయాబీన్స్ ఐసోఫ్లేవోన్ లను కలిగి ఉంటుంది. కనుక వీటిని తీసుకోవడం వల్ల బిఫిడో బాక్టీరియా, లాక్టోబాసిల్లస్ వంటి మేలు చేసే బ్యాక్టీరియా శాతం పెరుగుతుంది. అంతేకాకుండా సోయాబీన్స్ ను తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా తగ్గుతాయని వైద్యులు తెలియజేస్తున్నారు. ఒక కప్పు ఓట్స్ లో 10గ్రాముల ప్రోటీన్, 8 గ్రాముల ఫైబర్ ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు గణనీయంగా తగ్గుతాయి. జీర్ణవ్యవస్థకు కూడా ఇవి ఎంతో మేలు చేస్తాయి.ఇతర ఆహారాలు..అదే విధంగా శాకాహారులు సోయాబీన్స్ తో తయారు చేసిన టెంపేను కూడా తీసుకోవచ్చు. 100గ్రాముల టెంపేలో 19గ్రాముల ప్రోటీన్, 6 గ్రాముల ఫైబర్ ఉంటాయి. దీన్ని పులియబెట్టి తయారు చేస్తారు కనుక పేగు ఆరోగ్యానికి దోహదపడుతుంది. అదే విధంగా కాయధాన్యాలను తీసుకోవడం ద్వారా కూడా మనం తగినంత ప్రోటీన్ ను పొందవచ్చు. కేవలం అరకప్పు కాయధాన్యాల్లో 9గ్రాముల ప్రోటీన్, 8 గ్రాముల ఫైబర్ ఉంటాయి. కనుక వీటిని తీసుకోవడం వల్ల పేగు ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరానికి కావల్సిన ఇతర పోషకాలు కూడా లభిస్తాయి. ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల శాకాహారులు కూడా తగినంత ప్రోటీన్ ను పొందవచ్చు. అంతేకాకుండా వీటిని తీసుకోవడం వల్ల జీర్ణ ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు శరీర ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు కలుగుతుందని పోషకాహార వైద్యులు తెలియజేస్తున్నారు.

# గింజలను తినడం లేదా.. అయితే మీరు ఈ లాభాలను కోల్పోయినట్లే..!



మన శరీర ఆరోగ్యానికి, రోగనిరోధక శక్తి పనితీరుకు, శక్తి స్థాయిలకు, శరీర అవసరాలకు పోషకాలు చాలా అవసరం. ఆరోగ్యకరమైన కొవ్వులు, కార్బోహైడ్రేట్స్, విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల దీర్ఘకాల అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటాయి. మానసిక స్థితితో పాటు శారీరక పనితీరు మెరుగుపడుతుంది. మన శరీరానికి అవసరమయ్యే పోషకాలు ఉండే ఆహారాల్లో గింజలు కూడా ఒకటి. ఇవి పోషకాలకు శక్తివంతమైన వనరు అని చెప్పవచ్చు. గింజల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్, ఫైబర్, విటమిన్ బి, ఇ లతో పాటు మెగ్నీషియం, జింక్, పొటాషియం వంటి ఎన్నో పోషకాలు ఎన్నో ఉంటాయి. గింజలను తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. ఆహారంలో భాగంగా గింజలను తీసుకోవడం వల్ల మనం పోషకాహార లోపాన్ని చాలా వరకు తగ్గించవచ్చు.గుండె ఆరోగ్యానికి..వీటిలో ఒమెగా 3, ఒమెగా 6 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయడపడతాయి. గింజలను తీసుకోవడం వల్ల మెదడు పనితీరుతో పాటు అభిజ్ఞా పనితీరు మెరుగుపడుతుంది. గింజల్లో ఉండే ఫైబర్ మనకు కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. తద్వారా మనం తక్కువ ఆహారాన్ని తీసుకునే వీలు కలుగుతుంది. బరువు తగ్గడంలో, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో దోహదపడతాయి. అలాగే గింజల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. తద్వారా దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటాయి. గింజలను తీసుకోవడం వల్ల కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. పిత్తాశయ ఆరోగ్యం మెరుగుపరుస్తుంది. పిత్తాశయ రాళ్ల ప్రమాదం తగ్గుతుంది.గ్యాస్ సమస్యకు చెక్..గింజలను తీసుకోవడం వల్ల యాసిడ్ రిఫ్లెక్షన్ సమస్య తగ్గుతుంది. పెద్ద పేగు క్యాన్సర్ ప్రమాదం కూడా తగ్గుతుంది. గింజల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు వృద్ధాప్య ఛాయలను తగ్గించడంలో దోహదపడతాయి. ఇలా గింజలు మనకు అనేక రకాలుగా మేలు చేసినప్పటికీ వీటిని తగిన మోతాదులో తీసుకోవడం చాలా అవసరం. ఎందుకంటే వీటిలో క్యాలరీలు అధికంగా ఉంటాయి. కనుక రోజూ ఒక గుప్పెడు మోతాదులో మాత్రమే వీటిని తీసుకోవాలి. అలాగే నూనె, చక్కెర, ఉప్పు వంటి వాటిని జోడించని గింజలను మాత్రమే తీసుకోవాలి. వీటిని నానబెట్టి తీసుకోవడం వల్ల మనం అధిక ప్రయోజనాలను పొందవచ్చు.వివిధ రకాలుగా తీసుకోవాలి..రోజూ ఒకేరకం గింజలు కాకుండా బాదం, వాల్‌నట్స్, జీడిపప్పు, పిస్తా, బ్రెజిల్ నట్స్ ఇలా అన్ని రకాల గింజలను తీసుకునే ప్రయత్నం చేయాలి. ఇక ఈ గింజలను పెరుగు, ఓట్ మీల్, సలాడ్ వంటి వాటితో కలిపి తీసుకోవడం వల్ల మరిన్ని ప్రయోజనాలు కలుగుతాయి. రోజువారీ ఆహారంలో గింజలను చేర్చుకోవడం వల్ల శరీరానికి కావల్సిన పోషకాలు అందుతాయి. వీటిని తీసుకోవడం వల్ల దీర్ఘకాలిక ఆరోగ్య ప్రయోజనాలను సొంతం చేసుకోవచ్చు.



# ఆరోసారి విశ్వవిజేతగా భారత్...

● అండర్19 వరల్డ్ కప్ ఫైనల్లో ఇంగ్లండ్‌పై గ్రాండ్ విక్టరీ ● అండర్-19 ప్రపంచకప్ ఫైనల్లో ఇంగ్లండ్‌పై 100 పరుగుల తేడాతో భారత్ ఘనవిజయం ● కేవలం 80 బంతుల్లో 175 పరుగులతో విధ్వంసం సృష్టించిన వైభవ్ సూర్యవంశీ ● భారీ లక్ష్యఛేదనలో ఫల్కనర్ (115) సెంచరీతో ఒంటరి పోరాటం చేసినా ఇంగ్లండ్‌కు తప్పని ఓటమి

● టోర్నీ ఆద్యంతం అద్భుత ప్రదర్శనతో అపజయం ఎరుగకుండా టైటిల్ నెగ్గిన టీమిండియా



అండర్-19 క్రికెట్‌లో భారత యువ జట్టు మరోసారి తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. హరారే వేదికగా జరిగిన ప్రపంచకప్ ఫైనల్లో ఇంగ్లండ్‌పై 100 పరుగుల భారీ తేడాతో ఘనవిజయం సాధించింది. తద్వారా రికార్డుస్థాయిలో ఆరోసారి అండర్-19 ప్రపంచకప్‌ను ముద్దాడి చరిత్ర సృష్టించింది. తొలుత బ్యాటింగ్‌లో పరుగుల సునామీ సృష్టించి, ఆపై బౌలింగ్‌లో అద్భుతంగా రాణించి ఇంగ్లండ్‌ను ఆలౌట్ చేసింది.భారత్ నిర్దేశించిన 412 పరుగుల భారీ లక్ష్యఛేదనలో ఇంగ్లండ్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడింది. బెన్ డాకిన్స్ (66), బెన్ మేయస్ (45) వేగంగా పరుగులు సాధించారు. అయితే, భారత బౌలర్లు కీలక సమయాల్లో వికెట్లు తీసి ఇంగ్లండ్‌ను దెబ్బకొట్టారు. ఒక దశలో 177 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి ఓటమి అంచున నిలిచింది. ఈ సమయంలో కాలెబ్ ఫల్కనర్ (67 బంతుల్లో 115) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 9 ఫోర్లు, 7 సిక్సర్లతో అద్భుత శతకం బాది ఒంటరి పోరాటం చేశాడు. అతనికి జేమ్స్ మింటో (28) నుంచి కొంత సహకారం లభించినా, అది గెలుపునకు సరిపోలేదు. భారత బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీయడంతో ఇంగ్లండ్ పోరాటం 40.2 ఓవర్లలో 311 పరుగుల వద్ద ముగిసింది. భారత బౌలర్లలో ఆర్ఎస్ అంబ్రీష్ 3 వికెట్లతో సత్తా చాటగా, కనిష్క్ చౌహాన్, దీపేష్ దేవేంద్రన్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు.అంతకుముందు, టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత జట్టుకు ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర ఆరంభాన్ని ఇచ్చాడు. కేవలం 80 బంతుల్లో 15 ఫోర్లు, 15 భారీ సిక్సర్లతో ఏకంగా 175 పరుగులు చేసి ఇంగ్లండ్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. అతని ఇన్నింగ్స్‌తో భారత్ భారీ స్కోరుకు బలమైన పునాది పడింది. కెప్టెన్ ఆయుష్ మాత్రే (53) బాధ్యతాయుతమైన అర్ధశతకంతో రాణించగా, వేదాంత్ త్రివేది (32), విహాన్ మల్హోత్రా (30), వికెట్ కీపర్ అభిగ్యాన్ కుందు (40) విలువైన పరుగులు జోడించారు. చివర్లో కనిష్క్ చౌహాన్ (20 బంతుల్లో 37 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 411 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. ఇంగ్లండ్ బౌలర్లలో జేమ్స్ మింటో 3 వికెట్లు తీశాడు.భారత్ గతంలో 2000, 2008, 2012, 2018, 2022లో అండర్-19 కప్ ను గెలిచింది. ఇప్పుడు రికార్డు స్థాయిలో ఆరోసారి కప్ సాధించి, అండర్-19 ప్రపంచకప్ చరిత్రలో తన తిరుగులేని ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించుకుంది. మ్యాచ్ అనంతరం భారత ఆటగాళ్లు త్రివర్ణ పతాకాలను చేతబూని మైదానంలో సంబరాలు జరుపుకున్నారు.

# వరల్డ్ రికార్డులు బద్దలుకొట్టిన వైభవ్

హరారే వేదికగా జరుగుతున్న అండర్-19 వన్డే వరల్డ్ కప్ ఫైనల్‌లో భారత యువ జట్టు బ్యాట్‌తో పెను తుఫాన్ సృష్టించింది. ఇంగ్లాండ్‌తో జరిగిన తుది సమరంలో తొలుత బ్యాటింగ్ చేపట్టిన టీమిండియా మొదటి బంతి నుంచే దూకుడుగా ఆడుతూ ప్రత్యర్థి బౌలర్లపై ఒత్తిడి పెంచింది. ఫైనల్ మ్యాచ్ అనే ఒత్తిడిని ఏమాత్రం లెక్కచేయని భారత ఆటగాళ్లు స్కోర్ బోర్డు పరుగులు పెట్టేలా చేశారు. వచ్చిన వాళ్లు వచ్చినట్లు బాదుతూ.. మొత్తంగా 50 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయిన టీమిండియా 411 పరుగులు చేసింది. ఇంగ్లండ్ విజయం సాధించాలంటే 412 పరుగులు చేయాల్సిందే. ఈ మ్యాచ్‌కు అసలు హీరోగా నిలిచిన ఆటగాడు ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ. తొలి ఓవర్లలోనే ఫోర్లు, సిక్సర్లతో స్టేడియాన్ని హోరెత్తించిన వైభవ్ ఇంగ్లాండ్ బౌలింగ్ దాడిని పూర్తిగా చీల్చిచెండాడు. కేవలం 55 బంతుల్లోనే శతకం పూర్తి చేసి ఫైనల్ మ్యాచ్‌కు కావాల్సిన మజాను అందించాడు. శతకం తర్వాత కూడా ఆగకుండా మరో గేర్ వేసిన అతడు 25 బంతుల్లోనే 75 పరుగులు జోడించి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచాడు. చివరకు క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగినా అతడి ఇన్నింగ్స్ మ్యాచ్ దిశను పూర్తిగా భారత్ వైపుకు తిప్పింది. వైభవ్ ఇన్నింగ్స్ గణాంకాలు చూస్తే ఏ స్థాయి విధ్వంసం జరిగిందో అర్థమవుతుంది.



# స్మృతి మంధానకు కోహ్లీ స్పెషల్ విషెస్




రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఛాంపియన్‌గా నిలవడంతో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ హర్షం వ్యక్తం చేశాడు. అద్భుతమైన విజయం సాధించిన ఆర్సీబీ మహిళల జట్టుకు, మేనేజ్‌మెంట్‌కు విరాట్ శుభాకాంక్షలు తెలిపాడు. కెప్టెన్ స్మృతి మంధాన, ఆర్సీబీ జట్టును చూసి గర్వపడాలని అన్నాడు. రెండోసారి ఛాంపియన్‌గా నిలిచి ఆర్సీబీ పతాకాన్ని అత్యున్నత స్థానంలో ఎగురవేశారని అభినందించాడు. ఈ మేరకు సోషల్ మీడియా ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ షేర్ చేశాడు.'రెండోసారి ఛాంపియన్‌గా నిలిచి ఆర్సీబీ పతాకాన్ని అత్యున్నత స్థానంలో ఎగురవేశారు. మిమ్మల్ని చూస్తుంటే గర్వంగా ఉంది. స్మృతి మంధాన, ఆర్సీబీ జట్టు, మేనేజ్‌మెంట్‌కు శుభాకాంక్షలు. ఈ విజయానికి మీరు నిజమైన అర్హులు. ఈ అద్భుతమై క్షణాలను ఆస్వాదించండి' అని విరాట్ కోహ్లీ ఆర్సీబీ ట్రోఫీ ఫొటోను షేర్ చేస్తూ రాసుకొచ్చాడు. మహిళల జట్టు నెగ్గడంతో విరాట్ పోస్టు పెట్టడంపై ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఐపీఎల్‌లో తమ జట్టు కూడా ఇదే రిపీట్ చేయాలని ఆశిస్తున్నట్లు కామెంట్లు పెడుతున్నారు.ఈ ఫైనల్‌లో ఆర్సీబీ కెప్టెన్ స్మృతి మంధాన (87 పరుగులు, 41 బంతుల్లో) సూపర్ ఇన్నింగ్స్‌తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. అయితే మంధాన జ్వరంతో బాధపడుతూనే ఈ మ్యాచ్‌లో బరిలో దిగినట్లు ఆర్సీబీ కోచ్ మలోలన్ రంగరాజన్ తెలిపాడు. అనారోగ్యంగా ఉన్నప్పటికీ జట్టు కోసం బరిలో దిగడాన్ని ఆయన కొనియాడాడు. ఈ మేరకు మ్యాచ్ అనంతరం ప్రెస్‌మీట్‌లో రంగరాజన్ చెప్పాడు. 'ఫైనల్ మ్యాచ్‌లో మంధాన అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడింది. అయితే ఈ మ్యాచ్‌కు ముందు మంధాన తీవ్రమైన ఫ్లూతో బాధ పడుతోంది. చాలా అనారోగ్యంగా ఉంది. కానీ ఆ ప్రభావం మ్యాచ్ మీద పడలేదు. దీని గురించి నేను ఆమెతో మాట్లాడినప్పుడు, 'ప్రాబ్లమ్ ఏం లేదు, నేను ఆడతాను' అని చెప్పింది. గత ఏడాది కాలంగా ఆమె మంచి ఫామ్‌లో ఉంది. అయిత ఆమె ఈ రోజు ఆడిన ఇన్నింగ్స్‌ను వర్ణించడానికి మాత్రం నాకు మాటలు చాలడం లేదు. మంచి టైమింగ్‌తో బ్యాటింగ్ చేసింది. వీలు చిక్కినప్పుడు ఎటాకింగ్ మోడ్‌లోకీ మారింది. బ్యాటింగ్‌లో ఆమె ఒక మేధావి. తన ఆటను, నైపుణ్యాన్ని మెరుగుపరుచుకునేందుకు ఎల్లప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటుంది' అని రంగరాజన్ పేర్కొన్నాడు.

# ఇషాన్ కిషన్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతాడు

**- టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్**



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా అమెరికాతో జరిగే తొలి మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతాడని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు. ప్రస్తుతం ఇషాన్ కిషన్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడని తెలిపాడు. న్యూజిలాండ్, సౌతాఫ్రికాతోనే కాకుండా దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ ఇషాన్ కిషన్ సత్తా చాటాడని సూర్యకుమార్ యాదవ్ గుర్తు చేశాడు.న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో ఇషాన్ కిషన్ అద్భుత ప్రదర్శన కనబర్చిన సంగతి తెలిసిందే. తిలక్ వర్మ గైర్హాజరీలో తుది జట్టులో అవకాశం అందుకున్న ఇషాన్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. న్యూజిలాండ్‌తో ఆఖరి టీ20లో శతకం బాదిన ఇషాన్ కిషన్.. సౌతాఫ్రికాతో వామప్ మ్యాచ్‌లోనూ హాఫ్ సెంచరీతో రాణించి నిలకడను చాటుకున్నాడు. మరోవైపు న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో దారుణంగా విఫలమైన సంజూ శాంసన్ తుది జట్టులో చోటు కోల్పోయాడు.తిలక్ వర్మ రీఎంట్రీ ఇవ్వడంతో సౌతాఫ్రికాతో వామప్ మ్యాచ్‌లో టీమిండియా మేనేజ్‌మెంట్ ఇషాన్ కిషన్ ఓపెనర్‌గా ఆడించింది. మూడో స్థానంలో ఆడిన తిలక్ వర్మ కూడా మెరుగైన ప్రదర్శన చేశాడు. దాంతో సంజూ బెంచ్‌కే పరిమితం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. అమెరికాతో మ్యాచ్ నేపథ్యంలో గురువారం మీడియాతో మాట్లాడిన సూర్యకుమార్ యాదవ్‌ను ఓపెనింగ్ స్లాట్ గురించి ప్రశ్నించగా.. ఇషాన్ కిషన్ బరిలోకి దిగుతాడని చెప్పాడు. అతని దూకుడైన బ్యాటింగ్‌తో జట్టుకు ఎంతో ప్రయోజకరమవుతుందని అభిప్రాయపడ్డాడు.'గత కొన్ని మ్యాచ్‌ల్లో ఇషాన్ కిషన్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. దేశవాళీ క్రికెట్‌లోనూ సత్తా చాటాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ దూకుడుగా ఆడి తన జట్టును విజేతగా నిలబెట్టాడు. న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో ఇషాన్ కిషన్ మూడో స్థానంలో బ్యాటింగ్ చేశాడు. వార్మప్ మ్యాచ్‌లో మాత్రం ఓపెనర్‌గా వచ్చాడు. అతను ఏ స్థానంలో బ్యాటింగ్ చేసినా అదే దూకుడు కొనసాగించాలని కోరుకుంటున్నాను. ఏ స్థానంలో ఆడించినా.. తన జోరు కొనసాగిస్తాడని ఆశిస్తున్నా.'అని సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. ఇటీవల న్యూజిలాండ్‌తో ముగిసిన టీ20 సిరీస్‌లో సంజూ శాంసన్ దారుణంగా విఫలమయ్యాడు. ఐదు ఇన్నింగ్స్‌ల్లో కేవలం 46 పరుగులే చేశాడు. అత్యధిక స్కోరు 24 మాత్రమే. 2025 నుంచి టీ20ల్లో ఓపెనర్‌గా అతను 11 ఇన్నింగ్స్‌లలో 12.18 సగటుతో కేవలం 134 పరుగులు మాత్రమే సాధించాడు, అత్యధిక స్కోరు 37. మరోవైపు ఇషాన్ కిషన్..

# ఇంకోసారి ఆలోచించండి- లేదంటే భారీగా నష్టపోతాం

టీ20 వరల్డ్‌కప్‌లో భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నామని పాకిస్థాన్ ప్రభుత్వం ప్రకటించడంతో ఈ అంశం క్రీడావర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంలో తమ వైఖరి ఇదేనని పాక్ చెప్పినప్పటికీ, ఐసీసీ ఇంకా ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో సస్పెన్స్ కొనసాగుతోంది. అయితే దీనిపై శ్రీలంక క్రికెట్ బోర్డు (రాజ) స్పందించింది. భారత్‌తో మ్యాచ్ బాయ్‌కాట్ ఆలోచనను పునఃపరిశీలించాలని కోరుతూ ఓ లేఖ రాసినట్లు తెలిసింది. ఇలాంటి చర్యలు భారీగా ఆర్థిక నష్టాలకు దారితీయవచ్చని లేఖలో ఎస్ఎల్‌సీ పేర్కొంది.'ఈ టోర్నమెంట్‌ను నిర్వహించడానికి మా దేశం ఎంతో ఆసక్తిగా ఉంది. శ్రీలంకలో జరగనున్న అన్ని మ్యాచ్‌లకు సంబంధించి ఆతిథ్య ఏర్పాట్లు, భద్రతా సన్నాహాలు, టికెట్ల అమ్మకాలు ఇప్పటికే పూర్తయ్యాయి.



# టీమిండియాకు బిగ్ షాక్

## హర్షిత్ రాణా గాయంతో జట్టుకు దూరం

## రాణా స్థానంలో సిరాజ్‌ను ఎంపిక

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 ప్రారంభానికి ముందే టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. యువ పేసర్ హర్షిత్ రాణా గాయంతో జట్టుకు దూరమైనట్లు తెలుస్తోంది. సౌతాఫ్రికాతో వామప్ మ్యాచ్‌లో హర్షిత్ రాణా మోకాలి నొప్పితో ఇబ్బంది పడ్డాడు. ఆ మ్యాచ్‌లో ఒక ఓవర్ మాత్రమే బౌలింగ్ చేసిన హర్షిత్ రాణా 16 పరుగులు ఇచ్చాడు. ఆ సమయంలోనూ రెండు సార్లు తన రనప్‌ను ఆపాడు.తన కుడి మోకాలిని పట్టుకుని తీవ్రమైన నొప్పితో మైదానాన్ని వీడాడు. ఆ తర్వాత మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టలేదు. అయితే హర్షిత్ రాణా కుడి మోకాలి జాయింట్‌లో సమస్య ఉన్నట్లు తెలుస్తోంది. స్కాన్లలోనూ ఆ విషయం వెల్లడైనట్లు జాతీయ మీడియా పేర్కొంది. వైద్యుల సూచన మేరకు హర్షిత్ రాణా మెగా టోర్నీ నుంచి తప్పుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే హర్షిత్ రాణా గాయంపై బీసీసీఐ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.మెగా టోర్నీకి ముందు మీడియా సమావేశంలో పాల్గొన్న సూర్యకుమార్ యాదవ్‌ను హర్షిత్ రాణా గాయం గురించి ప్రశ్నించగా.. అవునని బదులిచ్చాడు. 'హర్షిత్ రాణా గాయంతో ఇబ్బంది పడుతున్నాడు. ఆ విషయం మాకు ఈ రోజే తెలిసింది. ఒకవేళ హర్షిత్ రాణా జట్టుకు దూరమైతే.. అది మాకు పెద్ద నష్టం. మేం వేరే కాంబినేషన్లను ప్రయత్నిస్తాం. అయితే మా రిజర్వ్ బెంచ్ బలంగా ఉంది.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు.హర్షిత్ రాణా స్థానంలో మహమ్మద్ సిరాజ్‌ను భారత సెలెక్టర్లు ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. గత టీ20 ప్రపంచకప్ 2024 గెలిచిన జట్టులో సభ్యుడైన సిరాజ్, హర్షిత్ స్థానంలో జట్టుతో చేరడానికి ఇప్పటికే ముంబై చేరుకున్నట్లు ప్రచారం జరుగుతోంది.





## అర్జున్ కూతురు హీరోయిన్‌గా

# సీతాపయనం

### ఈనెల 14న గ్రాండ్‌గా విడుదలకు సన్నాహాలు

యాక్షన్ కింగ్ అర్జున్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన విభిన్న కథా చిత్రం 'సీతా పయనం'. శ్రీ రామ్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై రూపొందిన ఈ సినిమా ద్వారా అర్జున్ కుమార్తె ఐశ్వర్య అర్జున్ వెండితెరకు కథానాయికగా పరిచయం అవుతుండటం విశేషం. నిరంజన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ వంటి దిగ్గజ నటులు కీలక పాత్రలు పోషించగా, అర్జున్ స్వయంగా ఒక ప్రత్యేక పాత్రలో మెరవనున్నారు. అలాగే ఆయన మేనల్లుడు, యాక్షన్ ప్రిన్స్ ధ్రువ సర్జా కూడా ఈ మూవీలో స్పెషల్ కామియో రోల్‌లో కనిపించబోతున్నారు. ఈ సినిమాను ప్రేమికుల రోజు కానుకగా ఫిబ్రవరి 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది.ప్రస్తుతం అన్ని రకాల పోస్ట్ ప్రొడక్షన్ పనులతో పాటు సెన్సార్ కార్యక్రమాలను కూడా పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఇప్పటికే పాజిటివ్ బజ్‌ను సొంతం చేసుకుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటికే విడుదలైన పాటలు, ఇతర కంటెంట్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోవడంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్‌కు నచ్చే హృద్యమైన అంశాలతో పాటు, అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేలా ఈ చిత్రాన్ని అర్జున్ అద్భుతంగా తీర్చిదిద్దారు. తెలుగుతో పాటు కన్నడ, తమిళం, మలయాళం మరియు హిందీ భాషల్లో ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో భారీగా విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. సాంకేతికంగా కూడా ఈ సినిమా అత్యున్నత ప్రమాణాలతో రూపొందింది. జి. బాలమురుగన్ సినిమాటోగ్రఫీ అందించగా, ప్రముఖ రచయిత సాయి మాధవ్ బుర్రా పదునైన డైలాగ్స్ రాశారు. యాక్షన్ కింగ్ సినిమా అంటేనే ÷ట్స్ స్పెషల్‌గా ఉంటాయి కాబట్టి, ఈ చిత్రంలోని స్టంట్ సన్నివేశాలకు కిక్ యాస్ కాళీ కొరియోగ్రఫీ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. వినూత్న ప్రచార కార్యక్రమాలతో ప్రేక్షకుల్లోకి వెళ్తున్న మేకర్స్, త్వరలోనే సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఫిబ్రవరి 14న ఐదు భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న 'సీతా పయనం' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో వేచి చూడాలి.



## మైత్రీ మూవీ మేకర్స్‌తో నవీన్ పోలిశెట్టి చిత్రం

'అనగనగా ఒక రాజు' చిత్రంతో మొదటిసారి రూ.100 కోట్ల క్లబ్‌లో చోటు దక్కించుకున్నాడు టాలీవుడ్ యంగ్ అండ్ ఎనర్జిటిక్ స్టార్ నవీన్ పోలిశెట్టి. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ విజయంతో నవీన్ పోలిశెట్టి తన కెరీర్‌లో తొలి వంద కోట్ల మైలురాయిని అందుకున్న నటుడిగా నిలిచారు. అయితే ఈ అద్భుతమైన విజయంతో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ స్పందిస్తూ నవీన్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా తమ తదుపరి ప్రాజెక్ట్‌లో నవీన్ భాగమవుతుండడంతో ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ప్రకటించింది. అయితే మైత్రీ బ్యానర్‌లో రాబోతున్న ఈ చిత్రం ఎలా ఉండబోతుందని ప్రేక్షకులకు ఎదురుచూస్తున్నారు.

## 'ఇది భ్రమల ప్యాలెస్'

### క్యూట్ పిక్స్ షేర్ చేసిన రాశీ ఖన్నా




'ఊహలు గుసగుసలాడే' సినిమాతో తెలుగు సినీ ప్రేక్షకులకు పరిచయమైన రాశీ ఖన్నా తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకుంది. చివరిగా సిద్దు జొన్నలగడ్డ సరసన 'తెలుసు కదా' చిత్రంలో కనిపించింది. ఈ సినిమాలో రాశీ ఖన్నాకు మంచి మార్కులు పడ్డాయి. ప్రస్తుతం ఆమె పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన 'ఉస్తాద్ భగత్ సింగ్'లో నటిస్తోంది. హరీశ్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. మార్చి 26న ఈ సినిమా రిలీజ్ కాబోతోంది. ఈ సినిమాలో శ్రీలీల కూడా హీరోయిన్ గా నటిస్తోంది. మరోవైపు, రాశీ ఖన్నా తాజాగా ఇన్స్టాగ్రామ్ లో షేర్ చేసిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఈ ఫొటోల్లో బ్లాక్ అవుట్ ఫిట్ తో, బ్లాక్ పెండెంట్ ఉన్న చైన్ తో రాశి బోల్డ్ గా కనిపిస్తోంది. ఈ ఫొటోలకు 'ఇది భ్రమల ప్యాలెస్' అంటూ క్యాప్షన్ పెట్టింది.

## సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో రాకాస




టాలీవుడ్ యంగ్ హీరో సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'రాకాస' ఇప్పుడు సినీ ప్రియుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. 'మ్యాడ్' సినిమాతో యువ ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించిన సంగీత్ శోభన్ ఈసారి ఫాంటసీ,హారర్ జానర్‌లో కొత్త ప్రయోగంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ చిత్రంలో 'ఆయ్' మూవీ ఫేమ్ నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తుండగా, దర్శకురాలు మానస శర్మ ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమాను పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక కొణిదెల, ఉమేష్ కుమార్ బన్సాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గతంలో నిహారిక నిర్మించిన 'కమిటీ కుర్రోళ్లు' సినిమా బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోవడంతో, ఆమె నిర్మాణంలో వస్తున్న ఈ కొత్త ప్రాజెక్ట్‌పై కూడా మంచి అంచనాలు ఏర్పడ్డాయి. యువతరానికి దగ్గరగా ఉండే కథలు, కొత్త కాన్సెప్ట్‌కి ప్రాధాన్యం ఇస్తూ నిహారిక నిర్మాణంలో వస్తున్న ప్రతి చిత్రం ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటోంది. ఇటీవల విడుదలైన 'రాకాస' టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఫాంటసీ ఎలిమెంట్స్, హారర్ బ్యాక్‌డ్రాప్, కామెడీ టచ్ అన్నీ కలగలిపి వినోదభరితంగా టీజర్ ఉండటంతో సినిమాపై బజ్ ఒక్కసారిగా పెరిగింది. సోషల్ మీడియాలో కూడా ఈ టీజర్‌కు మంచి స్పందన లభించింది. అప్పటి నుంచి సినిమా రిలీజ్ ఎప్పుడన్న ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. ఈ నేపథ్యంలో తాజాగా సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 'రాకాస' చిత్రాన్ని 2026 ఏప్రిల్ 3న సమ్మర్ కానుకగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు స్పెషల్ పోస్టర్ ద్వారా వెల్లడించారు. సమ్మర్ హాలిడే సీజన్‌ను టా÷-గ్గ÷ట్ చేస్తూ వస్తున్న ఈ సినిమా ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు యువతను కూడా ఆకట్టుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తవగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఫాంటసీ, హారర్, హిలేరియస్ కామెడీ అంశాలతో ఫుల్ ఆన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం సంగీత్ శోభన్ కెరీర్‌లో మరో ప్రత్యేక మైలురాయిగా నిలుస్తుందా అనే ఆసక్తి నెలకొంది. విభిన్న జానర్‌లో వస్తున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితం సాధిస్తుందో తెలుసుకోవాలంటే ఏప్రిల్ వరకు వేచి చూడాల్సిందే.

## శ్రీవిష్ణు 'మృత్యుంజయ' విడుదల తేదీ ఖరారు




విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరించే హీరో శ్రీవిష్ణు నటిస్తున్న కొత్త థ్రిల్లర్ మూవీ 'మృత్యుంజయ' విడుదల తేదీని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాను ఈ ఏడాది ఫిబ్రవరి 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ చిత్రంలో రెబా జాన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు.

ఈ సందర్భంగా శ్రీవిష్ణు తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో రిలీజ్ డేట్ పోస్టర్‌ను పంచుకున్నారు. "ఫిబ్రవరి 27న 'మృత్యుంజయ' థియేటర్లలో మీ హృదయాలను గెలుచుకోవడానికి వస్తోంది. ఈ థ్రిల్లింగ్ కథతో మిమ్మల్ని కలుస్తాను" అని రాసుకొచ్చారు. హీరోయిన్ రెబా జాన్ కూడా పోస్టర్ షేర్ చేస్తూ, "ప్రతి సమాధానం మరో ప్రాణాంతకమైన ప్రశ్నను లేవనెత్తుతుంది. ఫిబ్రవరి 27న 'మృత్యుంజయ' సినిమా హాళ్లలోకి వస్తోంది" అని పేర్కొన్నారు.

హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై మొదటి నుంచి మంచి అంచనాలు ఉన్నాయి. గతేడాది విడుదలైన టైటిల్ టీజర్, సినిమా ఒక ఆసక్తికరమైన క్రైమ్ థ్రిల్లర్ అని స్పష్టం చేసింది. ఇందులో రెబా జాన్ ఒక పోలీస్ అధికారి పాత్రలో నటిస్తుండగా, శ్రీవిష్ణు పాత్రపై సస్పెన్స్ కొనసాగుతోంది. టీజర్‌లోని కొన్ని విజువల్స్ ఆధారంగా అతను జైలులో ఖైదీగా కనిపించవచ్చని ప్రేక్షకులు అంచనా వేస్తున్నారు.

ఈ సినిమాను సందీప్ గున్నం, వినయ్ చిలకపాటి నిర్మిస్తుండగా, రమ్య గున్నం సమర్పిస్తున్నారు. కాలభైరవ సంగీతం అందిస్తుండగా, ప్రముఖ ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

## 11న ఓటిటిలోకి అనగనగా ఒక రాజు




ఈ ఏడాది సంక్రాంతికి థియేటర్లలో విడుదలైన సినిమాల్లో 'అనగనగా ఒక రాజు' ఒకటి. ఈ మూవీ ఓటీటీ రిలీజ్ డేట్ ఖరారైంది. ఈనెల 11 నుంచి 'నెట్‌ఫ్లిక్స్' లో స్ట్రీమింగ్ కానుంది. గోదావరి నేపథ్యంతో కామెడీ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన 'అనగనగా ఒక రాజు' పండగ సినిమా అనిపించుకుంది. తన కామెడీ టైమింగ్ ఎలాంటిదో హీరో నవీన్ పొలిశెట్టి ఈ చిత్రంతో మరోసారి నిరూపించారు. ఆయనకు జోడీగా నటించిన మీనాక్షీ చౌదరి అందం, అభినయంతో ఆకట్టుకున్నారు. ఈ మూవీలో చమ్మక్ చంద్ర, 'సంక్రాంతికి వస్తున్నాం' ఫేమ్ బుల్లిరాజు, రావు రమేశ్ తదితరులు సందడి చేశారు. దర్శకుడు మారి తెరకెక్కించిన ఈ సినిమా జనవరి 14న విడుదలైన సంగతి తెలిసిందే. రూ.100? కోట్లు కలెక్ట్ చేసిన సందర్భంగా.. హీరో నవీన్‌కు ప్రొడ్యూసర్ నవీన్ ఎర్నేని తాజాగా కంగ్రాట్స్ చెప్పారు. తమ కాంబినేషన్‌లో మరో మూవీ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా అని తెలిపారు. గౌరవపురం జమీందార్ గోపరాజు మనవడు రాజు (నవీన్ పొలిశెట్టి). జమీందార్ మనవడు అనే పేరు తప్ప ఆస్తులేమీ మిగలకపోవడంతో ఆర్థిక కష్టాలతో సతమతమవుతూ, పగటి కలలు కంటూ కాలం గడుపుతుంటాడు. బాగా డబ్బున్న కుటుంబానికి చెందిన అమ్మాయిని పెళ్లి చేసుకుంటే జీవితంలో స్థిరపడిపోవచ్చనే నిర్ణయానికొస్తాడు. చారులత (మీనాక్షి)ని చూశాక ఆమే తన రాణి అయితే కష్టాలన్నీ గట్టెక్కేయొచ్చని భావించి, ఆమె మనసుని గెలచుకోవాలని రంగంలోకి దిగుతాడు. మరి, చారులత మనసుని ఎలా గెలిచాడు? ఆమె జీవితంలోకి వచ్చాక రాజు కష్టాలు తొలగిపోయాయా? రాజు రాజకీయాల్లోకి అడుగుపెట్టాల్సిన అవసరం ఎందుకొచ్చింది? అన్నదే మిగతా కథ.

Editor: E.Ramana Printed & Published and Owned by E.Mukteshwari, D.No. 2-8-259, Mukarampura, Karimnagar and Printed at Sri Venkatarama, Printers at D.No. 2-28, Setharampur, Karimngar
Ph: 0878-6500033, E-mail:news.vaarthalu@gmail.com RNI NO. AP Tel/2008/24179